ఐపీఎల్ మెగా వేలం రేపే ప్రారంభం.




# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



సబ్ డిటర్ : మహేష్ యాదవ్: | వెల - 6 | సంపుటి : 13 - సంచిక 189 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | ఆదివారం 24- 11 - 2024 | పేజీలు : 8


## అభివృద్ధి గెలిచింది..




మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ధమాకా విక్టరీ కొట్టింది. ఎన్నడూ చూడని విజయం సాధించింది. ఒకవైపు శివసేన, మరోవైపు చీలిక తర్వాత పరిణామాలు వేగంగా మారాయి.మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ధమాకా విక్టరీ కొట్టింది. ఎన్నడూ చూడని విజయం సాధించింది. ఒకవైపు శివసేన, మరోవైపు చీలిక తర్వాత పరిణామాలు వేగంగా మారాయి. బీజేపీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించగా.. శివసేన షిండే వర్గం, ఎన్సీపీ అజిత్ పవార్ వర్గం కూడా ఎక్కువ స్థానాల్లో సీట్లు గెలుచుకున్నాయి. దీంతో మహాయుతి కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకుంది. మహారాష్ట్రలో బీజేపీ 1ట49 స్థానాల్లో పోటీ చేసింది. అందులో 132 స్థానాల్లో ఆధిక్యత కనబర్చింది.. అంటే పోటీ చేసిన చాలా స్థానాల్లో ఆ పార్టీ విజయం సాధించింది.

శివసేన షిండే వర్గం కూడా 81 స్థానాల్లో పోటీ చేసి 56 స్థానాల్లో, ఎన్సీపీ అజిత్‌పవార్ వర్గం 59 స్థానాల్లో పోటీ చేసి 41 స్థానాల్లో ఆధిక్యత కనబర్చింది.. మహావికాస్ అఘాడీ కూటమి ఏమాత్రం ప్రభావం చూపలేక పోయింది. . కాంగ్రెస్ 101 స్థానాల్లో పోటీ చేసి 16 స్థానా ల్లో మాత్ర మే ఆధిక్యత కనబ ర్చింది. శివసేన ఉద్దవ్ వర్గం 95 సీట్లలో పోటీ చేసి 20 స్థానా ల్లో ఆధిక్యత సాధిం చింది. ఇక శరదపవార్ పార్టీ ప్రద ర్శన చాలా ఘోరంగా పడి పో యింది.. 86 స్థానా ల్లో పోటీ చేసి కేవలం 10 స్థానాల్లో మాత్రమే ఆధిక్యత సాధించింది.. మొత్తానికి బీజేపీ హవా ముందు కాంగ్రెస్ కూటమి చతికలపడిపోయింది.


## మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ఎఫెక్ట్

- ఇరిగెల రాంపుల్లా రెడ్డి

- ఆళ్లగడ్డ జనసేన పార్టీ ఇంచార్జ్



## మహారాష్ట్రలో బీజేపీ కూటమికి భారీ మెజార్టీ..



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీజేపీ కూటమికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి విష్ చేశారు. తర్వాత సీఎం ఏకనాథ్ షిండే, డిప్యూటీ సీఎం, బీజేపీ సీనియర్ దేవేంద్ర ఫడ్నవీస్‌కు కూడా కాల్ చేశారు.

**అమరావతి పల్లె వెలుగు న్యూస్**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ కూటమి దూసుకెళుతోంది. మెజార్టీ మార్క్ దాటి 200 పైచిలుకు స్థానాల్లో లీడ్‌లో ఉంది. దాంతో బీజేపీ కార్యాలయాల్లో సంబరాలు నెలకొన్నాయి. మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయంపై మిత్రపక్ష నేతలు స్పందిస్తున్నారు. ఘన విజయం సాధించిన బీజేపీ కూటమికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి విష్ చేశారు. తర్వాత సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం, బీజేపీ సీనియర్ దేవేంద్ర ఫడ్నవీస్‌కు కూడా కాల్ చేశారు.

## మహారాష్ట్రలో పనిచేసిన పవన మంత్రం

**నంద్యాల జిల్లా బ్యూరో:- ఆళ్లగడ్డ:-నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్**

మహారాష్ట్రలో ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన ఈ విజయంలో కీలకపాత్ర పోషించారని ప్రధానమంత్రి తనపై పెట్టిన బాధ్యతను శక్తి వంచన లేకుండా పవన్ కళ్యాణ్ నెరవేర్చారని ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ ఇరిగెల రాంపుల్లా రెడ్డి అన్నారు. దేశంలో ఎన్ డి ఏ కూటమిని ప్రజలు ఆదరిస్తున్నారని ఇది ఒక ఉదాహరణ మాత్రమే అని ఎన్ డి ఏ పక్షంలో జనసేన పార్టీ రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించనుందని తెలిపారు. రాష్ట్రంలో కూడా జనసేన పార్టీని బలోపేతం చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నారని అలాగే ముఖ్యంగా ఆళ్లగడ్డ తాలూకాలో జనసేన పార్టీని ఒక బలమైన శక్తిగా తయారు చేస్తామని తెలిపారు. ఇప్పటికే తాలూకాలో 5200 పార్టీ సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందని అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క జన సైనికులు వీర మహిళల మీద ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాలూకా అధికార ప్రతినిధి శ్రీ ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి , మిద్దె రాంపుల్లయ్య, తాలూకా ఎస్సి నాయకులు డాలు రత్నమయ్య, సజ్జల నాగేంద్ర, టౌన్ ఇంచార్జ్ ఎమ్మెస్ మహబూబ్ హుస్సేన్ , షేక్ ఖాదర్ బాషా, చంద్రారెడ్డి ,రాంపల్లె రామకృష్ణ పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఏడుగురి దుర్మరణం

రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించిన సీఎం చంద్రబాబు



అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం కలగాసుపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృత్యువాత పడటంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చిన సీఎం... ఒక్కో మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## అసెంబ్లీలో ఆర్థిక కమిటీల ఎన్నిక

ఏపీ అసెంబ్లీ ఫైనాన్షియల్ కమిటీ సభ్యుల ఎన్నిక

ఎన్నికను బహిష్కరించిన వైసీపీ

ఎన్నికైన సభ్యుల పేర్లను శాసనసభలో ప్రకటించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు


2లో





## గెలుపు అనంతరం మల్లికార్జున ఖర్గేను కలిసిన ప్రియాంక గాంధీ




## సంజయ్ రౌత్ అనే పనికిమాలిన నేత అక్కడున్నారు: కిషన్ రెడ్డి

మహారాష్ట్రలో ఘన విజయం దిశగా ఎన్డీయే

ఎన్డీయే గెలుపుకు ఈవీఎంలే కారణమన్న సంజయ్ రౌత్

ఓటమిని ఈవీఎంలపై నెట్టివేయడం ఆయనకు అలవాటేనన్న కిషన్ రెడ్డి



## ఉత్కంఠ పోరులో నాందేడ్ లోక్ సభ సీటును నిలుపుకున్న కాంగ్రెస్

కాంగ్రెస్ అభ్యర్థి చవాన్ రవీంద్ర వసంత్ రావు విజయం

1,457 ఓట్ల స్వల్ప మెజార్టీతో బీజేపీ అభ్యర్థి ఓటమి

తీవ్ర ఉత్కంఠ రేపిన నాందేడ్ లోక్ సభ ఫలితం







## కారు నిండా పైసలు!

### రిచ్చెస్ట్ రీజినల్ పార్టీగా బీఆర్ఎస్

గులాబీ పార్టీ ఖాతాలో 1,449 కోట్లు

సెకండ్ ప్లేస్‌లో సమాజ్ వాదీ పార్టీ

తెలుగుదేశం పార్టీ అకౌంట్‌లో 272 కోట్లు

వైసీపీ వద్ద ఉన్నవి 29 కోట్ల రూపాయలే

పార్టీల ఆడిట్ రిపోర్టు వెల్లడించిన ఈసీ

భారత దేశంలో రిచ్చెస్ట్ రీజినల్ పార్టీగా బీఆర్ఎస్ నిలిచింది. తమ ఖాతాలో 1,449 కోట్లు ఉన్నాయని పేర్కొంట ఈసీకి ఆ పార్టీ వివరాలను అందించింది. అటు టీడీపీ, వైసీపీ ఖాతాల్లో ఉన్న ముగింపు నిల్వలను కూడా ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. టీడీపీ అకౌండ్‌లో రూ.272 కోట్లు ఉన్నాయి.

## సర్వేలు తారుమారు మహారాష్ట్రలో బీజేపీ గెలుపుపై డీకే అరుణ

కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారన్న డీకే అరుణ

అందుకే కాంగ్రెస్ కూటమిని తిప్పికొట్టారన్న బీజేపీ ఎంపీ

రేవంత్ రెడ్డి చేసిన ప్రచారాన్ని ప్రజలు విశ్వసించలేదని వ్యాఖ్య




## వైసీపీకి మరో భారీ షాక్...

### పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి వెంకటరమణ రాజీనామా

వైసీపీకి షాకిచ్చిన ఎమ్మెల్సీ వెంకటరమణ

రాజీనామా లేఖను మండలి ఛైర్మన్ కు పంపిన వెంకటరమణ

ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన పలువురు నేతలు


2లో




# సంజయ్ రౌత్ అనే పనికిమాలిన నేత అక్కడున్నారు: కిషన్ రెడ్డి

మహారాష్ట్రలో ఎన్డీయే ఘన విజయం సాధించే దిశగా దూసుకుపోతోంది. ప్రస్తుతానికి 288 సీట్లకు గాను 230 స్థానాల్లో ఎన్డీయే కూటమి ఆధిక్యతలో ఉంది. ఈ ఫలితాలతో దేశ వ్యాప్తంగా బీజేపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఈ ఫలితాల సరళిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకే పరిమితమయిందని అన్నారు. మహారాష్ట్ర, ఝూర?ండ్ రాష్ట్రాల్లో కలిసి కాంగ్రెస్ కు 30 సీట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు.

శివసేన నేత సంజయ్ రౌత్ పై కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. సంజయ్ రౌత్ అనే పనికిమాలిన నేత మహారాష్ట్రలో ఉన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు ఈవీఎంలే కారణమని సంజయ్ రౌత్ అంటున్నారని... ప్రతి ఓటమిని ఈవీఎంలపైకి నెట్టివేయడం ఆయనకు అలవాటని అన్నారు. మోదీ నాయకత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని... ఆయన నాయకత్వంలో భారత్ పురోగమిస్తుందనే నమ్మకం ఉందని చెప్పారు. మహారాష్ట్రలో ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఎన్డీయే పార్టీలన్నింటికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

బీజేపీ గెలుపుకు ఈవీఎంలే కాణమని కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. జమ్మూకశ్మీర్, కర్ణాటక, ఝూర?ండ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలిచినప్పుడు ఈవీఎంల గురించి కాంగ్రెస్ నేతలు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వసనీయతను కోల్పోయిందని చెప్పారు. కులం, మతం పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రచారాన్ని ప్రజలు పట్టించుకోలేదని అన్నారు.

## సర్వేలు తారుమారు మహారాష్ట్రలో బీజేపీ గెలుపుపై డీకే అరుణ

మహారాష్ట్రలో బీజేపీ కూటమి 'మహాయుతి' గెలుపుపై బీజేపీ నేత, ఎంపీ డీకే అరుణ స్పందించారు. మహారాష్ట్రలో సర్వేలు, అంచనాలు తారుమారయ్యాయన్నారు. ఇప్పటికే అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేస్తున్న మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని, అందుకే వారి కూటమిని తిప్పికొట్టారన్నారు. మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రచారం చేశారని, కానీ ఆయన మాటలను అక్కడి ప్రజలు విశ్వసించలేదన్నారు.

మహారాష్ట్ర బీజేపీకి అద్భుత విజయాన్ని ఇచ్చిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇక్కడ అభివృద్ధి గెలిచిందని, కాంగ్రెస్ ఓడిందన్నారు. కాంగ్రెస్ కూటమి బూటకపు వాగ్దానాలను తిరస్కరించి, అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజలు అభినందనీయులు అన్నారు.

ప్రధాని మోదీ డబుల్ ఇంజిన్ సర్కార్‌పై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసాన్ని ఇది వెల్లడిస్తోందన్నారు. మహారాష్ట్ర నిర్మాణం పట్ల బీజేపీ నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. విజయాన్ని అందించిన ఈ చారిత్రక క్షణాలు... అభివృద్ధి, సుపరిపాలన ఆకాంక్షించిన ప్రజలందరివీ అన్నారు.

## వైసీపీకి మరో భారీ షాక్...

### పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి వెంకటరమణ రాజీనామా

వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవికి కూడా ఆయన రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను శాసనమండలి ఛైర్మన్ కు పంపించారు. ఆయన కూటమి పార్టీల్లోకి వెళ్లే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. భవిష్యత్ కార్యాచరణపై తన అనుచరులతో ఆయన చర్చిస్తున్నట్టు సమాచారం. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

ఇప్పటికే వైసీపీకి పలువురు రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు రాజీనామాలు చేశారు. తాజాగా వెంకటరమణ రాజీనామాతో ఆ పార్టీ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. మరికొందరు నేతలు కూడా వైసీపీకి రాజీనామా చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని సమాచారం. ఇదే జరిగితే వైసీపీ పరిస్థితి మరింత ఘోరంగా తయారయ్యే అవకాశం ఉంది.

## మన్యానికి పోటెత్తిన పర్యాటకులు

లంబసింగి, వంజంగిల్లో మంచు అందాలను

ఆస్వాదించిన ప్రకృతి ప్రేమికులు

కొత్తపల్లి జలపాతంలో జలకాలాటలు

మైమరపించిన అరకులోయ అందాలు

సందడి చేసిన సందర్శకులు



**చింతపల్లి/అరకులోయ/ పాడేరురూరల్,** ఆంధ్రకశ్మీర్ లంబసింగికి పర్యాటకుల తాకిడి పెరిగింది. శనివారం లంబసింగికి భారీ సంఖ్యలో పర్యాటకులు తరలి వచ్చారు. ఉదయం ఐదు గంటల నుంచే చెరువులవేనం వ్యూపాయింట్, తాజంగి జలాశయం, లంబసింగి జంక్షన్ పర్యాటకులతో కిటకిటలాడాయి. చెరువులవేనం వ్యూపాయింట్ వద్ద మంచు అందాలను ఆస్వాదిస్తూ ఎంజాయ్ చేశారు. ప్రకృతి అందాల సరసన ఫొటోలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. సాయంత్రం వరకు లంబసింగి పరిసర పర్యాటక ప్రాంతాలు పర్యాటకులతో రద్దీగా కనిపించాయి. అలాగే యర్రవరం జలపాతానికి కూడా పెద్ద సంఖ్యలో పర్యాటకులు వచ్చారు.

**అరకులోయలో...**

అరకులోయకు శనివారం పర్యాటకుల తాకిడి కొనసాగింది. గత వారం రోజుల నుంచి చలి గజగజలాడిస్తుండడంతోపాటు మంచు అందాలు పర్యాటకులను కనువిందుజేస్తున్నాయి. పద్మాపురం గార్డెన్, ట్రైబల్ మ్యూజియం పర్యాటకులతో సందడిగా మారింది. పద్మాపురం గార్డెన్‌ను సందర్శించిన పర్యాటకులు కుటుంబాలతో టోయ్‌ట్రైన్‌లో ప్రయాణిస్తూ అందాలను తిలకించారు. మరికొంతమంది కుటుంబాలతో కాలినడకనే గార్డెన్ అంతటిని కలియ తిరుగుతూ ఫొటోలు దిగుతూ సందడి చేశారు. మ్యూజియంలో బోటుషికారు చేస్తూ కొందరు పర్యాటకులు, మరికొంతమంది జిప్‌లైనర్, స్కైసైక్లింగ్ చేస్తూ కనిపించారు.

అరకులోయలో ప్రైవేటు రిసార్టులలో రాత్రి వేళలో చలికి క్యాంప్‌ఫైర్ వేసుకొని థింసా నృత్యం తిలకిస్తూ సందర్శకులు ఎంజాయ్ చేశారు. కళాకారులతో కలిసి కొంతమంది పర్యాటకులు థింసా నృత్యం చేస్తూ సరదాగా గడిపారు.

పాడేరు మండలంలోని వంజంగి మేఘాల పర్వతం, జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతాలు శనివారం పర్యాటకులతో రద్దీగా మారాయి. శనివారం ఉదయం మంచు తీవ్రత అధికంగా ఉండడంతో వంజంగి మేఘాల పర్వతాన్ని సందర్శించిన పర్యాటకులు సందడి చేశారు. సెల్‌ఫోన్లలో సుందర దృశ్యాలను బంధించారు. అలాగే జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతానికి పర్యాటకులు పోటెత్తారు. జలపాతంలో స్నానాలు చేస్తూ సందడి చేశారు. పర్యాటకులు తాకిడి పెరగడంతో పాడేరులోని ప్రధాన రహదారులు రద్దీగా మారాయి.

# అసెంబ్లీలో ఆర్థిక కమిటీల ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఫైనాన్షియల్ కమిటీల్లో భాగంగా శాసనసభ ప్రజాపద్దుల కమిటీ (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ), శాసనసభ అంచనాల కమిటీ (ఎస్టిమేట్స్ కమిటీ) మరియు ప్రభుత్వ సంస్థల కమిటీ (పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ) లకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను శాసన సభ నుండి సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర శాసనసభ కమిటీ హాల్‌లో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ సహా కూటమి ఎమ్మెల్యేలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైసీపీ ఓటింగ్‌ను బహిష్కరించింది.

అసెంబ్లీ సంప్రదాయకంగా ప్రతిపక్ష పార్టీకి పీఏసీ చైర్మన్ పదవి అప్పగిస్తారన్న భావనతో వైసీపీ సీనియర్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తొలుత నామినేషన్ దాఖలు చేశారు. అయితే శాసనసభలో వైసీపీ ప్రతిపక్ష హోదా లేకపోవడంతో సభ్యుల గెలుపుకు అవసరమైన బలం లేకపోవడంతో కూటమి ఎమ్మెల్యేలు పోటీకి బరిలో దిగారు.

కమిటీల్లో సభ్యుడుగా ఎన్నిక అవ్వాలంటే 20 ఓట్లు రావాలి. కానీ వైసీపీకి శాసనసభలో 11 మంది మాత్రమే ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ నేపథ్యంలో నామినేషన్ దాఖలు చేసినప్పటికీ ఓటింగ్‌కు వైసీపీ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. కాగా, ఓట్ల లెక్కింపు కార్యక్రమం పూర్తయిన తర్వాత కమిటీల వారీగా ఎన్నికైన సభ్యుల పేర్లను శాసనసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు.

ప్రజా పద్దుల కమిటీ సభ్యులుగా ఆనంద బాబు నక్కా, ఆరిమిల్లి రాధాకృష్ణ, అశోక్ రెడ్డి ముతుములు, బూర్ల రామాంజనేయులు, బి. జయనాగేశ్వర్ రెడ్డి, కొల్లా లలిత కుమారి, శ్రీ రాజగోపాల్ శ్రీరామ్, శ్రీ రామాంజనేయులు పులపర్తి, విష్ణుకుమార్ రాజు పెన్మెత్స ఎంపికైనట్లు ప్రకటించారు.

అంచనాల కమిటీ సభ్యులుగా అఖిల్ ప్రియ భూమా, బండారు సత్యానంద రావు, జయకృష్ణ నిమ్మక, జోగేశ్వరరావు వేగుళ్ల, కందుల నారాయణరెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, పార్థసారథి వాల్మీకి, పసిం సునీల్ కుమార్, ఏలూరి సాంబశివరావు ఎంపికైనట్లు ప్రకటించారు.

ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సభ్యులుగా అయితా బత్తుల ఆనందరావు, ఈశ్వర్ రావు నడికుడిటి, గిడ్డి సత్యనారాయణ, గౌతు శిరీష, కూన రవికుమార్, కుమార్ రాజా వర్ల, ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన), తెనాలి శ్రావణ్ కుమార్, వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఎంపికైనట్లు ప్రకటించారు.

# వీరి దోస్తీ భారత్‌కు మేలు చేసేనా?

డోనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన నాయకుడు మాత్రమే. ఆయన అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టేందుకు ఇంకా ఏడు వారాల వ్యవధి ఉంది. అయితేనేం, ప్రపంచవ్యాప్తంగా ప్రతి చోటా విద్యావంతుల మాటా మంతీ, సామాన్యుల పిచ్చా పాటీ అంతా ఆయన గురించే సుమా! మరీ ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ రెండో రాకడ ప్రపంచం మీద, నిర్దిష్ట దేశం మీద, ఇంకా చెప్పాలంటే మీ పట్టణం మీద, మీ సొంత ఉద్యోగం మీద, మన జీవితాలతో సంబంధమున్న ప్రతి వ్యవహారం మీద ఎలాంటి ప్రభావం చూపనున్నదనేదే అందరి ఉత్కంఠ.

అమెరికా అధ్యక్ష ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత మార్కెట్ సూచీలు అధో ముఖంలో ఉన్నాయి. నవంబర్ 5న సెన్సెక్స్ 78, 782 పాయింట్లకు ఎగబాకింది. రూపాయి%-%డాలర్ మారకం రేటు రూ.84.11. ఈ వ్యాసాన్ని నేను రాస్తుండగా, సెన్సెక్స్ శుక్రవారం నాడు 77,156 పాయింట్లకు ఎగబాకింది. రూపాయి%-%డాలర్ మారకం రేటు రూ.84.50.

ఆర్థిక వ్యవహారాలలో డోనాల్డ్ ట్రంప్ ప్రధాన విశ్వాసాలు ఏమిటో చూద్దాం. ఆయన ఒక వ్యాపారవాది. అధిక సుంకాలు మాత్రమే అమెరికా ప్రయోజనాలను కాపాడగలుగుతాయని గట్టిగా నమ్మే వాణిజ్య దక్షుడు. దిగుమతి చేసుకునే సరుకులపై, ముఖ్యంగా చైనా ఉత్పత్తులపై గరిష్ఠ సుంకాలు విధిస్తానని ఆయన పదే పదే హెచ్చరించారు. అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో చైనాతో అమెరికా వాణిజ్య లోటు: 2021లో 352 బిలియన్ డాలర్లుబీ 2022లో 382 బిలియన్ డాలర్లు, 2023లో 279 బిలియన్ డాలర్లు, 2024 (సెప్టెంబర్ వరకు)లో 217 బిలియన్ డాలర్లు. అమెరికాలోని సంపన్న వర్గాల వారికి చైనా సరుకులు, వస్త్రోత్పత్తులు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, యంత్రాలు మొదలైనవి అవసరం. మరి రాబోయే ట్రంప్ ప్రభుత్వం చైనా నుంచి దిగుమతులపై అధిక సుంకాలు విధిస్తే అమెరికన్ పరిశ్రమలు, వినియోగదారులకు ఖర్చులు పెరుగుతాయి. ద్రవ్యోల్బణం పెరుగుతుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధాన వడ్డీ రేటు (మన ఆర్బీఐ విధించే రెపో రేటు లాంటిది)ను పెంచుతుంది. అమెరికా నిర్ణయాలు ఏవైనా చైనా తన కార్మిక శ్రేణుల ఉద్యోగాలను నిలబెట్టేందుకు సరుకుల ఉత్పత్తిని కొనసాగిస్తుంది. అమెరికా అధిక సుంకాల కారణంగా చైనా తన ఉత్పత్తులను ఇతర దేశాలకు తక్కువ ధరకు ఎగుమతి చేయడం అనివార్యమవుతుంది. మన ప్రభుత్వం ఇప్పటికే దేశంలోకి చైనా ఉత్పత్తుల వెల్లువను నిరోధించేందుకు రెండుసార్లు గరిష్ఠ స్థాయిలో యాంటీ డంపింగ్ సుంకాలను విధించింది. చర్యకు ప్రతి చర్య ఉంటుంది కదా. అమెరికా అధిక సుంకాలకు దీటుగా చైనా, ఇతర దేశాలు కూడా గరిష్ఠ సుంకాలు తప్పక విధిస్తాయి. ఇది ప్రపంచ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపడం ఖాయం.

ద్రవ్యలోటును అదుపు చేయడం గురించి భారత్ తదితర దేశాలలో హైరానా పడినంతగా అమెరికాలో ఎవరూ ఆందోళన చెందరు. కారణమేమిటి? అమెరికా తన ద్రవ్యలోటును సులభంగా భర్తీ చేసుకోగలుగుతుంది. చైనాతో సహా పలు దేశాలు అమెరికా ట్రెజరీ బాండ్స్ (అమెరికా ప్రభుత్వం జారీ చేసే కోశాగార పత్రాలు) కొనుగోలు చేస్తుండడం వల్ల అమెరికాకు అవసరమైన నిధులు సమృద్ధిగా లభిస్తాయి. అమెరికా జాతీయ రుణం (21,000 బిలియన్ డాలర్లు)లో చైనాకు 1170 బిలియన్ డాలర్లపై చైనాకు స్వామ్యం ఉన్నది. అమెరికా ద్రవ్యలోటు పెరిగితే ద్రవ్యోల్బణం కూడా అధికమవుతుంది. పర్యవసానంగా అధిక వడ్డీ రేట్లు పెట్టుబడి ప్రవాహాన్ని వెనక్కి మళ్లిస్తుంది. భారత్ లాంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి పెట్టుబడులు తరలిపోతాయి. శక్తిమంతమైన డాలర్‌తో, రూపాయి విలువ పడిపోతుంది.

అమెరికా నుంచి తరలిపోయిన ఫ్యాక్టరీలను వెనక్కి తీసుకువస్తానని డోనాల్డ్ ట్రంప్ వాగ్దానం చేశారు. అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను అమెరికాలోనే నెలకొల్పేందుకై ఆయన పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇచ్చే అవకాశం ఎంతైనా ఉన్నది. ఇది జరిగినప్పుడు అమెరికాకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మందగిస్తాయి. అయినా అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను విదేశాలలోనే ఉంచడం జరిగితే సాంకేతికతల ఎగుమతిపై ఆంక్షలు విధించేందుకు ట్రంప్ వెనుకాడరు. ట్రంప్ తన మొదటి పాలనా కాలంలో అమెరికా సరుకులపై భారత్ అధిక సుంకాలు విధిస్తుందని, 'కరెన్సీ మేనిప్యులేటర్ (రూపాయి విలువను కృత్రిమంగా తగ్గించేందుకు ద్రవ్య విధానాన్ని ఉపయోగించుకునే దేశం)గా వ్యవహరిస్తుందని ఆరోపించారు. మరి డోనాల్డ్ ట్రంప్%-%నరేంద్ర మోదీ మధ్య 'దోస్తీ' ఇప్పుడు భారత్ పట్ల ట్రంప్ తన నిక్కచ్చి వైఖరిని సడలించేందుకు తోడ్పడుతుందా లేదా అనేది ఒక చర్చించాల్సిన ప్రశ్న.

మరొక విషమ సమస్య అక్రమ వలసలు. అమెరికా సమాజంలోని నిరుద్యోగిత, పెచ్చరిల్లుతున్న నేరాలు, మాదక ద్రవ్యాలు మొదలైన సమస్యలు అన్నిటికీ అక్రమ వలసలే కారణమని ట్రంప్ నిందిస్తున్నారు. అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి 100 రోజుల్లో పది లక్షల మంది అక్రమ వలసదారులను బలవంతంగా వెనక్కి పంపించివేస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. చట్టవిరుద్ధంగా అమెరికాలో ఉంటున్న విదేశీయులను వెనక్కి పంపించే బాధ్యతను, వలసలను తీవ్రంగా వ్యతిరేకించే టామ్ హొమాన్‌కు అప్పగించారు. ఎంత మంది భారతీయులను భారత్‌కు పంపించివేస్తారనేది ఇంకా కచ్చితంగా తెలియదు. ఎంతో కొంత మందిని తప్పక బహిష్కరిస్తారు. అయితే ఆ చర్య భారత్%-%అమెరికా సంబంధాలను ఏదో ఒక మేరకు ప్రతికూలంగా ప్రభావితం చేయడం ఖాయం. హెచ్ 1 బి1 వీసాల నిబంధనలను ట్రంప్ మరింత కఠినతరం చేసే అవకాశమున్నది. మెరుగైన వృత్తి నిపుణులయిన భారతీయులు మరింతగా అమెరికాకు రావాలని అంతిమంగా అమెరికా పౌరులు కావాలని అమెరికన్ విశ్వవిద్యాలయాలు, ఆరోగ్య భద్రతా వ్యవస్థలు ప్రగాఢంగా కోరుకుంటున్నాయి. అయినా ట్రంప్ తన విధానాలకు దృఢంగా కట్టుబడి ఉంటే, అలాగే అమెరికా యాజమాన్యాలు కూడా భారతీయ వృత్తి నిపుణులను స్వాగతించాలన్న దృఢ వైఖరిని కొనసాగిస్తే ఒక ప్రబల ప్రతిబంధకాన్ని ఒక మహాశక్తి ఎదుర్కోవడమే అవుతుంది.

చమురు, ఔషధోత్పత్తి రంగాలపై ట్రంప్ పాలన పెను ప్రభావాన్ని చూపడం ఖాయం. ఇంధన మంత్రిగా క్రిస్ రైట్‌ను ట్రంప్ ప్రతిపాదించారు. చమురు, సహజ వాయువు నిక్షేపాలను మరింతగా వినియోగించుకోవాలని రైట్ కోరుతున్నాడు. వాతావరణ మార్పు సంక్షోభం అనేది ఒక మిథ్య అని ఆయన ఎప్పుడో కొట్టిపారేశాడు. అజర్ బైజాన్‌లోని బాకు నగరంలో జరుగుతున్న కాప్ చర్చలు విఫలం కాకపోవచ్చు కానీ వాటిలో గణనీయమైన పురోగతి ఉండక పోవచ్చు. భూతాపాన్ని తగ్గించి తీరాలని, అయితే ఆ లక్ష్య సాధన నెమ్మదిగా జరగాలన్నదే భారత్ వైఖరి. బహుశా అంతిమంగా ఇదే జరగవచ్చు. ఫార్మాస్యూటికల్ రంగానికి వస్తే ట్రంప్ రాకతో నియంత్రణల సడలింపు, ధరల పెరుగుదలకు అవకాశాలు కన్పించడంతో ఫార్మా స్టాక్‌ల ధర బాగా పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఔషధాల ధరలు పెరుగుతాయి. ఆరోగ్య భద్రత సదుపాయాలు అందరికీ కల్పించే ప్రయత్నాలకు తీవ్ర విఘాత మేర్పడుతుంది.

పశ్చిమాసియాలోను, ఐరోపాలోను ఇప్పుడు రెండు భీకర యుద్ధాలు జరుగుతున్నాయి. ప్రతి రోజూ పెద్ద సంఖ్యలో అమాయక ప్రజలు హతమవుతున్నారు. పాఠశాలలు, ఆస్పత్రుల లాంటి కీలక సదుపాయాలు ధ్వంసమై పోతున్నాయి. మరి ఈ రెండు యుద్ధాల పట్ల డోనాల్డ్ ట్రంప్ వైఖరి ఏమిటి? తనను ఎన్నుకుంటే ఆ యుద్ధాలను నిలిపివేస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. అయితే అది ఎలా సాధించగలిగేది ఆయన వెల్లడించలేదు శాంతి సాధనకు ఆయన ఏమి చేయనున్నారు? గతంలో అయన అనుసరించిన విధానాలు, చేసిన ప్రకటనల ఆధారంగా చూస్తే పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు ఆయన గట్టి మద్దతు ఇస్తారని స్పష్టమవుతుంది. రష్యాతో ఒక ఒప్పందానికి రావలసిందిగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై ఒత్తిడి తెచ్చే అవకాశమున్నది. దూకుడుగా, అనాలోచితంగా నిర్ణయాలు తీసుకుంటే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి. అటు ఐరోపాలో గానీ, ఇటు పశ్చిమాసియాలో గానీ యుద్ధం నిలిచిపోదు, శాంతి నెలకొనదు. అందుకు విరుద్ధంగా ఆ యుద్ధాలు మరింతగా తీవ్రమయితే సప్లై చైన్స్ (ఉత్పత్తి, సరఫరా ప్రక్రియల పరంపర)కు తీవ్ర అంతరాయమేర్పడుతుంది. ఈ పరిణామం అభివృద్ధి చెందుతున్న దేశాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేద్దాం అనేది ట్రంప్ నినాదం. అది ఆయన హామీ. అయితే ఆ వాగ్దాన పాలన ఈ ధరిత్రిని మరింత మెరుగైన, మరింత భద్రమైన, మరింత సంపద్వంతమైన ప్రదేశంగా మార్చగలుగుతుందా? మార్చలేకపోవచ్చు. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా రూపొందించడమనేది అమెరికా స్వప్రయోజనాలను కాపాడేందుకేనన్నది ట్రంప్ సునిశ్చిత విశ్వాసం. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు కూడా ట్రంప్ స్వార్థపరత్వాన్ని రుజువు చేశాయి.

## దోర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి 25 116 రూ " విరాళం.

**నంద్యాల జిల్లా బ్యూరో :- రుద్రవరం నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** రుద్రవరం సమీపంలో నన్నమల అటవీ ప్రాంతాన ఉన్నదోర్వి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధికి దాతలు విరాళము అందజేశారు. శనివారం తమ వంతు సేవగా స్వామివారికి రుద్రవరం గ్రామానికి చెందిన నారాయణ నంద, శ్రీహరి నారాయణ నంద, పార్థసారథి ప్రొద్దుటూరు వారి తండ్రిగారైన నారాయణ పుల్లయ్య జ్ఞాపకార్థం దేవస్థాన అభివృద్ధి కోసం రూ 25116 రు నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగట్ల వెంకటేశ్వర్లు శెట్టి, గాంధీ బండల శీను మాట్లాడుతూ ఎన్నోవందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయము శిథిలావస్థకు చేరడంతో దాతల సహకారంతో తిరిగి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు దాతలు ముందుకు రావాలన్నారు ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నంద్యాలలో ఘనంగా అక్కినేని నాగచైతన్య పుట్టినరోజు వేడుకలు



**నంద్యాల జిల్లా బ్యూరో :- నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు అక్కినేని ఫ్యామిలీ కన్వీనర్ ఎన్ కే ఇక్బాల్ ఆధ్వర్యంలో ఘనంగా అక్కినేని నాగచైతన్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అక్కినేని నాగచైతన్య వారి ఫ్యామిలీ సినిమా లోనే కాక రియల్ గా కూడా చాలా మంచి కార్యక్రమాలు నిరుపేదలను ఆదుకోవడం , పేదవారికి ఆపరేషన్లు చేపించడం లాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నారని కావున దేవుని ఆశీస్సులు నాగచైతన్య పై మరియు వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని అలాగే అక్కినేని నాగచైతన్య ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ , సోహెల్ , అల్తాఫ్ , సిరజ్ , మోహిన్ , ఉదయ్ , బాలు , డాక్టర్ ప్రశాంత్ , సాయి , పాల్ , మధు , జావిద్ , దేరెడ్డి శివ నాగిరెడ్డి , రైతు నగరం గోపాలరావు , బ్లడ్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.లి

## మరమ్మత్తులకు గురై నిలిచిన ఆర్టీసీ విద్యార్థి బస్సు

### -డ్రైవర్ అప్రమత్తతతో విద్యార్థులకు తప్పిన ప్రమాదం



**కొత్తపల్లి: నవంబర్ 23పల్లె వెలుగు న్యూస్** ఉన్నట్టుండి మరమ్మత్తులకు గురైన ఆర్టీసీ విద్యార్థి బస్సు రోడ్డుపై నిలిచి పోయిన సంఘటన శనివారం మండలంలోని ఎదురుపాడు గ్రామంలో చోటుచేసుకున్నది. సాయంత్రం సమయంలో ఆత్మకూరు డిపో నుంచి ఏపీ21జెడ్0734 అనే విద్యార్థి బస్సు కొత్తపల్లి మీదుగా జడ్డువారిపల్లె గ్రామానికి వెలుతుంది. కొత్తపల్లి నుంచి సుమారు 80 మంది విద్యార్థులు బయలు దేరింది. ఎదురుపాడు గ్రామం సమీపంలో వచ్చేసరిగి గేర్రాడ్డు వెల్డింగ్ పోవడంతో అదికాస్తా డ్రైవర్ చేతిలోకి వచ్చింది. దీంతో విద్యార్థి బస్సు మరమ్మత్తుకు గురైంది. విద్యార్థులు భయంతో అల్లాడి పోయారు. బస్సు డ్రైవర్ చాకచక్యంతో బస్సును కిలోమీటరుమేర తీసుకువచ్చి గ్రామంలో ఓ హెూటల్ దగ్గర నిలిపి వేశాడు. దీంతో విద్యార్థులకు ప్రమాదం తప్పిందని గ్రామస్థులు తెలుపుతున్నారు. బస్సు మరమ్మత్తులకు గురికావడంతో విద్యార్థులు ఇబ్బందులులి ఎదుర్కోవాల్సి వచ్చింది. అప్రమత్తతతో బస్సును నడిపి విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు డ్రైవర్ను అభినందించారు.




## కేజీబీవీ ఒకేషనల్ విద్యార్థులకు పారిశ్రామిక ప్రదర్శన,



**ఆత్మకూరు నవంబర్23 పల్లె వెలుగు న్యూస్** స్వయం ఉపాధిని కల్పించే వృత్తి విద్య కోర్సులైన నర్సింగ్ లాంటి కోర్సులను చేయడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును పొందవచ్చని కస్తూరిబా గాంధీ పాఠశాల ఒకేషనల్ టీచర్ న్యాన్సి బ్యూలాఅన్నారు, శనివారం పారిశ్రామిక ప్రదర్శనలో భాగంగా కొత్తపల్లి కేజీబీవీ ఒకేషనల్ విద్యార్థులను ఆత్మకూరు పట్టణంలోని థెరిసా కళాశాలలో కంప్యూటర్లు పనితీరు వాటి నిర్వహణ తదితర అంశాలను వివరించేందుకు ఒకేషనల్ టీచర్ న్యాన్సి బ్యూలా సందర్శింప జేశారు, ఈ సందర్భంగాన్యాన్సి బ్యూలా మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సుల్లో ఉత్తమ ప్రదీప్ కనపరిచి ప్రయోగాత్మకంగా దానిని సంబంధించిన పనులను నెరవేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చున్నారు, ఈ కోర్సుల వల్ల విద్యార్థులు పారిశ్రామికంగా ఎదిగి తమ కాళ్లపై తాము నిలబడే స్థితికి చేరుకుంటారని అన్నారు, వృత్తి విద్యా కోర్సులలో నైపుణ్యత కలిగి ఉంటే ఒకరిపై ఆధారపడకుండా స్వయంగా ఉపాధి కల్పించుకునే అవకాశం ఉంటుందని అన్నారు, ప్రతి విద్యార్థి వృత్తి విద్య కోర్సులను నామక వాస్తగా కాకుండా కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని అన్నారు, అలాగే థెరీసా కళాశాల కరస్పాండెంట్ సాయి ప్రణీత్ విద్యార్థులకు కంప్యూటర్ల పై అవగాహన కల్పిస్తూ వివరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణబాయి, ఇన్చార్జి రామలక్ష్మి, కంప్యూటర్ టీచర్ శారద పి జిటి నీరజ పిఈటి స్వప్న తదితరులు పాల్గొన్నారు,

## వేగా జూలర్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 23పల్లె వెలుగు న్యూస్** నంద్యాల స్థానిక సూరజ్ గ్రాండ్ హెూటల్ నందు ఏర్పాటుచేసిన వేగా జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ మేనేజర్ బాలు ఆహ్వానం మేరకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొని వేగా జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో వెడ్డింగ్ జువెలరీ ఎగ్జిబిషన్ కం సేల్ జరుగుతుందని నంద్యాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈనెల 23 , 24 (ఈరోజు , రేపు) నంద్యాల సూరజ్ గ్రాండ్ హెూటల్ నందు ఈ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు అలాగే ఈ ఎగ్జిబిషన్ లో జూలరి కొన్న వారికి గోల్డ్ కాయిన్ విన్ అయ్యే అవకాశం కూడా ఉందని తెలిపారు కావున నంద్యాల మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ నాగార్జున , కామిని మల్లికార్జున , ఇసుక చాంద్ , కాజా , భాస్కర్ , వేద సాయి , మహబూబ్ బాషా , సుధాకర్ , అలీ తదితరులు పాల్గొన్నారు.




## చట్టాలపై మహిళలు అవగాహన తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి.





**బేతంచెర్ల నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** ప్రస్తుత సమాజంలో మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవడం చాలా అవసరం అని డోన్ సివిల్ కోర్టు జడ్జి ఎస్ తంగమణి అన్నారు. బేతంచెర్ల మండల కేంద్రంలోని నగర పంచాయతీ కార్యాలయం నందు నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్, మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం సిడిపిఓ శంషాద్ బేగం ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బేతంచెర్ల మండలం ఎంపీడీవో ఫజుల్ రహమాన్, ఎంఈఓ సోమశేఖర్, సీనియర్ న్యాయవాదులు గోపాల్ రెడ్డి, మీనుగ కుమారి, నందిపల్లి నారాయణ పాల్గొన్నారు . ఈన్యాయ సదస్సును ఉద్దేశించి డోన్ సివిల్ కోర్టు జడ్జి ఎస్. తంగమణి మరియు ఐసిడిఎస్ సిడిపిఓ శంషాద్ బేగం, సీనియర్ న్యాయవాది మీనుగ కుమారి మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజంలో మహిళలల కొరకు ఎన్ని చట్టాలు ఉన్నా మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. ఈ మధ్యకాలంలో బాలికలపై మరియు మూడు సంవత్సరాల నుంచి పది సంవత్సరాల లోపు చిన్నారులపై కూడా లైంగిక దాడులు అధికమయ్యాయి వీటిని ఖచ్చితంగా మహిళలు, మేధావులు విజ్ఞానవంతులు వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది.అలాగే మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్న తరుణంలో చట్టం నిందితులకు కఠిన శిక్షలు విధిస్తే, ఇటువంటి దారుణాలకు స్వస్తి పలికే పరిస్థితి ఉంటుందని అన్నారు. బాల్యవివాహాలను అరికట్టే విషయంలో మహిళలు మహిళా ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయడం చాలా మంచిదని, అలా కాకుండా 18 సంవత్సరాలు లోపు వివాహాలు చేస్తే, బాలికల్లో గర్భాశయం అభివృద్ధి చెందదని, అందువల్ల గర్భంలో పెరిగే బిడ్డ బయటపడే లోపు,అనారోగ్య పరిస్థితి వికలాంగులుగా పుట్టే పరిస్థితి ఉంటుందని అన్నారు. అలాగే బ్రూణ హత్యలను తప్పకుండా ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వారు అన్నారు. ఈ విషయాలపై ఎటువంటి సలహాలు కావాలన్నా మహిళలకు న్యాయం జరిగే విషయంలో ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.ఎంఈఓ సోమశేఖర్ మాట్లాడుతూ ఈనాడు సమాజంలో మహిళలకు చదువు చాలా అవసరమని బాలికలు చదువుకుంటే విజ్ఞానం పెంపొందించుకొని,ఉద్యోగం సంపాదించుకొని,కుటుంబాన్ని సక్రమంగా నడుపు కోగల శక్తి ఒక్క స్త్రీకి మాత్రమే ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లేచింది- నిద్ర లేచింది- మహిళా లోకం -దద్దరిల్లింది పురుష ప్రపంచం పాట పాడి అందరినీ ఎంఈఓ సోమశేఖర్ ఉత్సాహ పరిచారు. ఎస్సై రమేష్ బాబు, ఎంపీడీవో పజుల్ రహిమాన్ మాట్లాడుతూ మహిళలపై దాడులు అత్యాచారం జరుగుతున్న, మరియు బాలికలు చిన్నారులపై ఎటువంటి అవాంఛనీయ దారుణాలు దాడులు జరగకుండా ఉండడానికి తల్లిదండ్దండ్రులు పిల్లలకు బాలికలు, బాలురు అనే తేడా లేకుండా, ఇద్దరిని సమానంగా పెంచి సమాజంలో ఎలా మెలగాలో చిన్నప్పటి నుండే పిల్లలకు నేర్పించే బాధ్యత తల్లిదండ్రులది మరియు ఉపాధ్యాయులదని అన్నారు. ఎటువంటి ఇబ్బందులు జరిగిన మీకు అన్నివేళలా సంబంధించిన అధికారులు మీకు అండదండలుగా ఉండి, న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, అందుకు అందరి సహాయ సహకారాలు అవసరమని వారన్నారు. బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో భ్రూణ హత్యలు జరగకుండా మహిళలపై దాడులు, అత్యాచారాలు జరగకుండా ఉండడానికి,ప్రతి ఒక్కరు బాధ్యత అవసరమని అన్నారు. ముఖ్యంగా సమాజంలో మహిళలు విజ్ఞానాన్ని పెంచుకోవడానికి ఇటువంటి సదస్సులు, అవగాహన కార్యక్రమాలకు వెళ్తే,మహిళలకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సీనియర్ న్యాయవాది గోపాల్ రెడ్డి, సిబ్బంది ఇందిరా, లావణ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, తిప్పమ్మ, రాధమ్మ, శోభారాణి, ఈశ్వరమ్మ, అంగన్వాడీ టీచర్లు జి శేబారాణి, రాజేశ్వరి, లక్ష్మీదేవి, సంతోషమ్మ, శివలక్ష్మి, లక్ష్మీ, విజయలక్ష్మి, నారాయణమ్మ, రాజేశ్వరి, రమాదేవి, రాధాదేవి, శోభారాణి, మల్లేశ్వరి, రామ తులసి, సుబ్బలక్ష్మి, వరలక్ష్మి, ఆదిలక్ష్మి, జ్యోతి, అంజలి, రాధమ్మ, నరసమ్మ, సునీత, సుజాత, సౌభాగ్య నగర పంచాయతీ సిబ్బంది బేతంచెర్ల పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి తైక్వాండో లో అరునోదయ స్కూల్ కు గోల్డ్ మెడల్

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణం లోని శ్రీ అరుణోదయ యుపి స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో విజేతలుగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన ఆరవ తరగతి విద్యార్థి పఠాన్ అయినియా, మూడవ తరగతి విద్యార్థిని పఠాన్ ఆయనా లు ఈనెల 29వ తేదీన హర్యానా రాష్ట్రంలో జాతీయ స్థాయిలో తైక్వాండో పోటీలలో పాల్గొనేందుకు వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రవేట్ పాఠశాల యాజమాన్య సంఘం అధ్యక్షులు, అరుణోదయ స్కూల్ కరస్పాండెంట్ టీ అమీర్ భాష ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి చేతులమీదుగా జ్ఞాపికలు అందుకున్నారు. అనంతరం కోచింగ్ గురువు చంద్రమౌళి ని వారిచేత సన్మానం చేపించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయిగా విజేతలు నిలిచినందుకు అభినందనలు తెలిపారు. అలాగే జాతీయస్థాయిలో కూడా విజేతలుగా నిలిచి ఆళ్లగడ్డ పేరు, నంద్యాల జిల్లా ఖ్యాతి పొందాలని బాలికలు ఈ పోటీలలో రాణించడం వలన ఆపద వచ్చినప్పుడు ఎలా ఎదుర్కోవాలన్న సాహసం ఆత్మవిశ్వాసం శారీర దృఢత్వం కలిగి విద్యుత్ తో పాటు క్రీడలకు చాలా అవసరం అని తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అమీర్ భాష గారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ప్రోత్సహించి



భవిష్యత్తులో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పాటుపడి సమాజానికి మంచి పౌరులుగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దామని తెలిపారు.

## అనుమానాస్పద స్థితి లో వ్యక్తి మృతి..

### కుటుంబ సభ్యులతో కలిసి ఎంఆర్పిఎస్ ఆందోళన.



**నందికొట్కూరు నవంబర్ 23పల్లె వెలుగు న్యూస్** నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో బొలెరో వాహనంలో నందికొట్కూరు పట్టణము ఏబీయం పాలెం నకు చెందిన వ్యక్తి అమ్మనాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు మరియు నందికొట్కూరు పట్టణ పోలీసులు సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి , ఎస్ఐ చంద్రశేఖర్లు తమ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. దీంతో అనుమానాస్పద స్థితిలో తమ కుమారుడు మృతి చెందడం చూసిన తల్లి అతని అన్న బంధుమిత్రులు కన్నీటి రోదనలతో ఎవరో చంపి పడివేసారని అనుమానంతో అక్కడే బైఠాయించి కుటుంబ సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ రాజు మాదిగ, జాను, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు నిమ్మకాయల రాజు, ,బొల్లెద్దుల రాజన్న, టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకార్ లు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, డాగ్ స్క్వాడ్తో విచారణ చేపట్టాలని ఆందోళన చేపట్టారు. బాధితుల అభ్యర్థన మేరకు అర్బన్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, రూరల్ సి ఐ సుబ్రహ్మణ్యం డాగ్ స్క్వాడ్ ను పిలిపించుకొని మృతి చెందిన వ్యక్తి సమీపంలోని పరిసర ప్రాంతాలను తనిఖీలు చేపట్టారు. అనంతరం బాధిత కుటుంబ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి న్యాయం చేస్తామని వారు హామీ ఇవ్వడంతో మృతుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు బొలెరో వాహనంలో పోలీసులు తరలించారు.



## ఓటు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన తహశీల్దార్ రత్నరాధిక,






**ఆత్మకూరు నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** శ్రీశైలం నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరు మండలంలోని పోలింగ్ బూత్ లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని తహశీ ల్దార్ రత్న రాధిక పరిశీలించారు, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం చేపట్టిన ఓటు నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఓటు నమోదు ఏవిధంగా చేస్తున్నారు ఏ పోలింగ్ బూత్ లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి తదితర అంశాలను పరిశీలించడం జరిగిందన్నారు, ఓటు నమోదు సవరణ కార్యక్రమం పై పోలింగ్ బూత్ పరిధిలో ప్రతి ఒక్కరికి తెలియజేయాలని వచ్చిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు, ఓటు నమోదు చేసుకునేందుకు వచ్చిన దరఖాస్తు దారులకు నాణ్యమైన సేవలందిస్తూ ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా బి ఎల్ వో లు చొరవ తీసుకోవాలన్నారు, ఈ ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం రెండు రోజులపాటు నిర్వహిస్తామని ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు,

# కార్మిక కర్షక మహా ప్రదర్శనను జయప్రదం చేయండి





## -ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం

**కొత్తపల్లి: నవంబర్ 23పల్లె వెలుగు న్యూస్** ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కార్మిక కర్షక హక్కుల కోసం నంద్యాల జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రైతు వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో జరిగే మహా ప్రదర్శనలు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు దేవకుమార్ విజ్ఞప్తి చేశారు శనివారం నాడు కొత్తపల్లి మండలంలోని సింగరాజుపల్లి చిన్న గుమ్మడపురం ముసలమడుగు కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కార్మిక కర్షకులకు ఇచ్చిన హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తూ సంపన్నుల ప్రయోజనాల కొరకు పనిచేస్తున్నాయి వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న అత్యధిక ప్రజానీకం పైన కార్మికుల హక్కుల పైన దాడి చేస్తున్నాయి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తామని ఎన్నికల్లో వాగ్దానాలు తప్ప ఆచరణలో అమలు చేయడం లేదు మరోవైపు ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ కార్మికుల హక్కుల పైన దాడి చేస్తుంది రైతులు కౌలు రైతులు వ్యవసాయ కూలీల సమస్యలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న ప్రభుత్వాలు స్పందించడం లేదు అందుకే నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాలు మహా ప్రదర్శనలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు పిలుపునిచ్చాయి ఈనెల 26న నంద్యాల నూనెపల్లి బ్రిడ్జి నుండి ఉదయం 10 గంటలకు మహా ప్రదర్శన ప్రారంభమవు తుంది కొత్తపల్లి మండల ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాద్ సంసోను ఏసేపు లలితమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆదోని పట్టణంలో ఎస్సీ బాలికల హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి... డి.ఎస్.ఎఫ్ డిమాండ్....



**పల్లె వెలుగు న్యూస్ ప్రతినిధి** : ప్రెస్ మీట్ ను ఉద్దేశించి %ఇూఖీ% జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ.... ఆదోనిలో ఉన్నటువంటి ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేవు హాస్టల్ వార్డెన్ గారు ఏం చేస్తున్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేనందువల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. అలాగే ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ సార్ గారు ఒక్కసారైనా హాస్టల్ ను విజిట్ చేశారా ....???? విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపిస్తూ... కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదు తక్షణమే %ం౨% హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థులకు న్యాయం చేయాలని %ఇూఖీ% విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాను..... లేనిపక్షంలో హాస్టల్ విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు డిఎస్సి విద్యార్థి సంఘం ముందు ఉంటామని స్థానికంగా ఉన్నటువంటి స్థానిక అధికారులకు హెచ్చరిస్తున్నాము...

## కిసాన్ సభ ద్వారా రైతులకు సబ్సిడీ అవకాశాలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో ఏ డి ఏ రామ్మోహన్ రెడ్డి కి కిసాన్ సభ జిల్లా కోఆర్డినేటర్లు వెంకటసుబ్బయ్య మరియు దాసరి శ్రీనివాసులు, ఆళ్లగడ్డ తాలూకా కిసాన్ సభ అడ్వైజర్ సల్ల నాగరాజు కలిసి కిసాన్ సభ ఏపీపీ ద్వారా రైతులకు ఉపయోగాలు తెలిపారు ఆళ్లగడ్డ మండలం ఎం ఏ ఓ కిషోర్ కుమార్ రెడ్డి రుద్రవర మండలం ఎం ఏ ఓ నాగేంద్ర ప్రసాద్ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకృష్ణ వ్యవసాయ శాఖ సిబ్బంది శ్రీధర్ గారు వారి బృందం ని కలవడం జరిగింది

ఈ సందర్భంగా జిల్లా కిసాన్ సభకోఆర్డినేటర్లుమాట్లాడుతూ రైతు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకోగలుగుతారు. రైతు తమ పంటని అమ్ముకోవడానికి మార్కెట్లో ధరల సమాచారం ఉచితంగా పొందవచ్చు. మండి డీలర్స్ రవాణా దారులు ఎరువులు పురుగుల మందుల డీలర్ వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యవసాయ పరికరాల తయారీదారులు వారి సేవల కోసం ఎక్కువ మంది రైతులను చేరుకోవటానికి వారు కిసాన్ సభ యాప్ లో సభ్యత్వం నమోదు చేసుకోగలరని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండలం పి ఆర్ ఓ రాజేష్, రుద్రవర మండలం రమేష్, సిరివెళ్ల మండల మహేశ్వరయ్య, ఆళ్లగడ్డ మండల హరికృష్ణ పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న మురుగు కాలువలు త్వరగా పూర్తి చేయండి.





### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** తిరుపతి నగరంలో అసంపూర్తిగా ఉన్న డ్రెయినేజీ కాలువలను వెంటనే పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని లీలా మహల్ కూడలి, కరకంబాడి మార్గం, కొర్లగుంట కూడలి, బ్లిస్ కూడలి, తదితర ప్రాంతాల్లో అసంపూర్తిగా, వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఉన్న మురుగునీటి కాలువలను నగరపాలక సంస్థ, స్మార్ట్ సిటీ అధికారులతో కలసి శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరిగిన అభివృద్ధి పనులు, వారధి నిర్మాణ పనులు, జరిగిన సమయంలో కొన్ని మురుగునీటి కాలువ పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ కాలువల వలన వర్షపు నీరు వెళ్ళడం లేదని, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీటన్నింటినీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు, తదితరాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. నగరంలోని రోడ్లలో ఎక్కడా గుంతలు లేకుండా గడువు లోపు పూర్తి చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ.చంద్రశేఖర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.లు రాజు, రమణ, లలిత, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏ.సి.పి.లు బాలాజి, రమణ, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## డోన్ పట్టణం లో బీజేపీ విజయోత్సవ సంబురాల



**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :23** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ డి ఎ మహాయుతి కూటమి అత్యధిక స్థానాలు గెలుపొందడం పై శనివారం డోన్ పట్టణం లో బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నరు స్థానిక పాతబస్టాండ్ సమైక్యంధ్ర కట్ట దగ్గర బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి నరేంద్ర మోడీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బిజెపి కో ఆర్డినేటర్ వడ్డే మహారాజ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాగురువుగా ఎదగడంలో మరాఠి ప్రజలు కీలకపత్ర పోసిస్తున్నారని వారి కృషి వల్లే మహారాష్ట్ర లో బీజేపీ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిందని తమ పార్టీ విజయం సాధించిందని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన మరాఠి ప్రజలకు ఓటర్లు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య పట్టణ కో ఆర్డినేటర్ కోడి అశోక్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అవుకు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు నాగార్జున ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు భరణి రమేష్ అరబోలు వీరేష్, ఆచారి, గోసనిపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన



**కొత్తపల్లి: నవంబర్ 23పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని నందికుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థులకు ఎస్ఐ ఎం. కేశవ గుడ్ టచ్-బ్యాడ్ టచ్లపై ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్ సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఇతరుల ప్రవర్తన పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఇతరులు వారిపై ఏలా ప్రవర్తిస్తే గుడ్టచ్, ఏలా ప్రవర్తిస్తే బ్యాడ్ టచ్ అన్న విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైన చిన్న పిల్లల పట్ల, ఆడపిల్లల పట్ల తప్పుగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.అదేవిధంగా పిల్లలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు పెళ్లి వయస్సు (18) నిండకుండా పెళ్లిచేయడం చట్టరిత్య నేరమన్నారు. ప్రతి ఒక్కరు ఆడ పిల్లలకు మంచి విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. బాల్యవివాహాల వల్ల అనార్థాలను విద్యార్థులకు తెలియజెప్పారు. కార్యక్రంలో జీఎంఎస్ కె మోతియా, విద్యార్థులు పాల్గొన్నారు.



**గంగపుత్రులకు/మత్స్యకారులకు/జాలర్లకు/బెస్త కులస్తులకు/కుల బంధువులకు అందరికీ. కార్తీక వనభోజనాల మహోత్సవం శుభ సందర్భంగా అందరికీ ఆహ్వానం.**

**నంద్యాల బ్యూరో :-పాణ్యం :- నవంబర్ 24పల్లె వెలుగు న్యూస్** పాణ్యం చెరువు కట్ట దగ్గర నిర్మింపబడిన గంగమ్మ దేవాలయం దగ్గర ఈ కార్తీక వనభోజనాల కార్యక్రమం 24వ తేదీ అనగా ఆదివారము నిర్ణయించడమైనది. ప్రతి గంగ పుత్రుడు కుటుంబ సమేతంగా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమానికి విశేష స్పందనతో ముందుకొచ్చిన దాతలు ప్రతి ఒక్కరికి కూడా మరొక్కసారి హృదయపూర్వకంగ అభినందనలు మరియు కృతజ్ఞతలు. రేపు జరగబోవు కార్యక్రమ వివరాలు. ఉదయం అమ్మవారికి విశేష పూజలు, అనంతరం తీర్థప్రసాదాలు ఇవ్వబడును, అల్పాహారము, మధ్యాహ్నం భోజన కార్యక్రమము ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి గంగపుత్ర బెస్త కుల బాంధవులందరూ అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాము.

పాణ్యం బెస్త / గంగపుత్ర సంఘ కమిటీ.



## అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యాస్ సబ్సిడీ వర్తిస్తుంది

**డిప్యూటీ తహాశీల్దార్.**

**పెన్షన్ దారులకు పెన్షన్ పై చింత వద్దు :**

**ఎంపీడీవో.**

**వీధి (దీపాలకు) లైట్లకు సెన్సార్ త్వరలో వస్తుంది :**

**ఈ ఓ ఆర్ డి**

**డిసెంబర్ నెలలో జలాశయంలో చేప పిల్లల విడుదల : మత్స్య శాఖ**

**ఆర్టీసీ అద్దె బస్సులు అతివేగంగా వెలుతున్నాయి :**

**వైసీపీ నసీరుద్దీన్.**



**పల్లె వెలుగు న్యూస్ - వెలుగోడు :**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరపు నుండి ఉచితంగా అందజేసిన గ్యాస్ సిలిండర్ సబ్సిడీ సొమ్ము వినియోగదారుల ఖాతాలలో జమ అవుతుందని వెలుగోడు డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం వెలుగోడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మధుసుధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీ లాలం రమేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు తమ ఖాతాలలో ప్రభుత్వ సబ్సిడీ సొమ్ము జమ కావడం లేదని తమ కార్యాలయానికి అర్జీలు అందజేస్తున్నారని అన్నారు. అటువంటి వారందరూ తప్పని సరిగా ఆధార్, ఈ కేవైసీ, బ్యాంక్ ఖాతా సరిచూసుకోవాలని అన్నారు. అదేవిధంగా గ్రామ సభలలో భూ - రీ సర్వేపై 590 అర్జీలు అందాయని అన్నారు.

ఎంపీడీవో మధుసుధన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పెన్షన్ దారులకు ప్రతి నెల అందజేసే వారిని అన్నారు. ఇకపై ఒక నెల రెండో నెల అందక పోయినా అటువంటి వారికి మూడు నెలలు కలిపి మొత్తం అందజేయ బడుతుందని అన్నారు. అదేవిధంగా పెన్షన్ తీసుకుంటున్న భార్యా భర్తలలో ఎవరో ఒకరికి మరణం సంభవించిన అటువంటి వారికి ఆలస్యం చేయకుండా వెంటనే పెన్షన్ అందజేయ బడుతుందని అన్నారు.

ఈఓఆర్డి మురారి మాట్లాడుతూ వీధిలైట్లకు ఇకపై సెన్సార్ త్వరలో వస్తుందని తెలిపారు. సెన్సార్ ఆధారంగా వీధిలైట్లు పగటిపూట వెలగవని, చీకటి పడితే అవే ఆటోమేటిక్ గా వెలుగు తాయని అన్నారు.

డిసెంబర్ నెలలో తొమ్మిది లక్షల చేప పిల్లలను వెలుగోడు తెలుగు గంగ జలాశయంలో విడుదల చేస్తామని మత్స్యశాఖ భరద్వాజ్ నాయక్ అన్నారు.

ఆత్మకూరు నంద్యాల ప్రయాణించే ఆర్టీసీ అద్దె బస్సులు అతివేగంగా వెళుతున్నాయని వైస్ ఎంపీపీ నసీరుద్దీన్ ఆర్టీసీ వాళ్లకు సమాచారం అందజేశారు.

ఈ కార్యక్రమంలో వెలుగోడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యురాలు సులోచన, ఏఈపిఆర్ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ శ్రీను, మత్స్యశాఖ భరద్వాజ్ నాయక్, పశు సంవర్ధక శాఖ కిషోర్ కుమార్ రెడ్డి, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు నజీర్ అహ్మద్, ఆర్ డబ్ల్యు ఎస్ జయపాల్ రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వెలుపల జయపాల్, ఎంపీటీసీ జనాభా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం గౌతమ్ ఆదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలి:- సిపిఎం డిమాండ్


**నంద్యాల బ్యూరో :-నవంబర్ 24**

**పల్లె వెలుగు న్యూస్** అవినీతి గౌతమ్ అదాని ని అరెస్టు చేయాలని, కూటమి ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దుచేయాలని, ప్రభుత్వం అదానికి ఇచ్చిన భూములను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రజల సంపదను కాపాడాలని కోరుతూ నంద్యాల పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీతో సెంటర్లో నిరసన తెలియజేయడం జరిగింది. కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తోట.మద్దులు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం,సభ్యులు శివ, జైలాన్ లతోపాటు కార్యకర్తలు




## సమస్యల పరిష్కారానికి చర్యలు

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్**



.వివిధ కాలనీల్లో పేర్కొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. శనివారం కమిషనర్ అధికారులతో కలిసి కల్లూరు ఎస్టేట్‌లో పర్యటించారు. కాలనీలో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ సమయంలో రహదారి గుంతలమయంగా మారిందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే తాగునీటి సరఫరా మెరుగుపరచాలని, రహదారి మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు కోరారు. స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ క్రిష్ణలత, ఏఈలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివే విద్యార్థులకు భూమా కుటుంబం అండగా ఉంటుంది

### టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్ ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని దొర్నిపాడు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన నాగరాజు కుమారుడు గడ్డిపాటి యశ్వంత్ కుమార్ ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చెన్నైలో పనిచేస్తూ ఐ ఈ ఎస్ ఇండియన్. ఇంజనీరింగ్. సర్వీస్. ఎగ్జామ్ రాసి ఇండియాలోనే 18వ ర్యాంక్ సాధించిన గడ్డిపాటి యశ్వంత్ బాబు శనివారం నాడు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ ను కలిశారు ఈ సందర్భంగా యశ్వంత్ కుమార్ ను అభినందించి ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి ఆళ్లగడ్డ పారిశ్రామిక అభివృద్ధికి సహకరించాలని కోరుకుంటూ కష్టపడి చదివే విద్యార్థులకు భూమా కుటుంబం అన్ని విధాలుగా అండగా ఉంటుందనిటిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ తెలిపారు.

## విశ్వ బ్రాహ్మణులకు కూడా నామినేటెడ్ పోస్ట్ కేటాయించాలి

### ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్ అసెంబ్లీ సమావేశాలలో దేవాలయాల నామినేటెడ్ పోస్ట్ లపై జరిగిన స్వల్ప కాలిక చర్చలో ఎన్డీఏ కూటమి దక్షిణ విశాఖ నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ ట్లాడుతూ,గర్భాలయ మూలమూర్తితో సహా ప్రతిష్టాపనా యంత్ర సహిత దేవాలయ నిర్మాణంలో ప్రధాన భుమిక పోషించే విశ్వబ్రాహ్మణులకు కూడా ఒక నామినేటెడ్ పోస్ట్ కేటాయిస్తూ చట్టం చేయాలని ప్రతిపాదించడాన్ని స్వాగతిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు మరియు బిసి విశ్వబ్రాహ్మణ సాధికార సమితి ఆళ్లగడ్డ నియోజకవర్గ కన్వీనర్ రామాచారి విశ్వకర్మ ఒక ప్రకటనలో మీడియా ప్రతినిధు లకుతెలిపారు

కూటమి ప్రభుత్వం కూడా విశ్వబ్రాహ్మణుల యొక్క అభ్యున్నతి కోసం చట్టసభలలోను దేవాలయ కమిటీల నందు కూడా తగిన ప్రాధాన్యతను కల్పించాలని చట్టసభలందు తీర్మానం చేయాలని కోరారు

ముఖ్యమంత్రివ నారా చంద్రబాబునాయుడు మరియు ఐటీ శాఖ మాత్యులు లోకేష్ ఎన్నికల ప్రచారంలోనూ యువగలం పాదయాత్రలోనూ ఎమ్మెల్సీ పదవి విశ్వబ్రాహ్మణులకు తప్పనిసరిగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను కూడా పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు

## రాజ్యాంగం,బుద్ధుడు మరియు బౌద్దా దమ్మం, అంబేద్కర్ జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల కోసం 5000 డొనేషన్ చేసిన టిడిపి యాక్టివ్ లీడర్ అడ్వకేట్ గాలేసాహెబ్ అల్లిహుస్సేన్



నంద్యాల బ్యూరో:-కోవెలకుంట్ల :-నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్ నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా కోవెలకుంట్ల పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ %ఙ% గురుకుల పాఠశాల యందు రాజ్యాంగం,బుద్ధుడు మరియు బౌద్దా దమ్మం, అంబేద్కర్ జీవిత చరిత్ర కు సంబంధించి వ్యాసరచన పోటీలు నిర్వహించడం అయినది. అందులో నెగ్గిన విద్యార్థులకు రాజ్యాంగం,బుద్ధుడు మరియు బౌద్దా దమ్మం, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను బహుమానంగా ఇవ్వాలి అని బుద్దేస్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు ఓబయ్య లాయర్ అల్లిహుస్సేన్ కి స్పాన్సర్ చేయమని అడగగా ఈరోజు తన కార్యాలయానికి పిలిపించి 5000 రూపాయలు స్పాన్సర్ చేయడం జరిగింది.

## చాగలమర్రి పలు కాలనిలో సొంత నిధులతో శ్రమదానం.

### పాల్గొన్న టిడిపి నాయకులు రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు యం. ఎస్ అన్సర్ బాషా , 4వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు.........

పల్లె వెలుగు న్యూస్ / చాగలమర్రి న్యూస్ : నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో స్థానిక పలు కాలనిలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు యం. ఎస్ అన్సర్ బాషా , 4వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు ఆధ్వర్యములో సొంత నిధులతో మట్టితో గుంతల్ని పూడ్చారు. ఈ కార్యక్రమంలో కొలిమి హుస్సేన్ వల్లి , అలాంస గారి హనీఫ్ , టైలర్ ఖాదర్ , జెట్టి సాయి , జెట్టి కుమార్ , జెట్టి సురేష్ , పార్టీ అభిమానులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన మద్యాన్ని అందించేందుకు అధునాతన టెస్టింగ్ యంత్రాల ఏర్పాటు







### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ ...రాష్ట్ర ప్రభుత్వం అధునాతన టెస్టింగ్ యంత్రాల ద్వారా పరీక్షలను నిర్వహించి నాణ్యమైన మద్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..శనివారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కాంప్లెక్స్ లో ఉన్న రీజినల్ ఎక్సైజ్ లేబరేటరీని కలెక్టర్ సందర్శించారు.. కొత్తగా వచ్చిన టెస్టింగ్ మిషినరీ, ఇన్స్ట్రుమెంట్ ల ద్వారా లాబోరేటరిలో జరుగుతున్న అన్ని రకాల పరీక్షలు, టెస్టింగ్ పద్ధతులు, రిపోర్ట్ లు పొందుపరిచే వివరాలు, పరికరాల పని తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు డిస్టిలరీస్ లో తయారయ్యే మద్యం నాణ్యతను, పరిమాణాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వం గ్యాస్ క్రొమోటోగ్రఫీ, అటామిక్ అబ్జార్షన్ స్పెక్ట్రోస్కోపీ (ఏఏఎస్) యంత్రాలను ఏర్పాటు చేసిందన్నారు..బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం ఈ యంత్రాల ద్వారా మద్యం నాణ్యతను,పరిమాణాన్ని పరీక్షించడం జరుగుతోందన్నారు.. హయ్యర్ ఆల్కహాల్స్, కాపర్, లెడ్ లాంటి లోహాలు పరిమితి లోపు ఉన్నాయా లేదా పరీక్షించి నాణ్యమైన మద్యం ను అందించడం జరుగుతోందన్నారు..నాణ్యమైన మద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఈ విధమైన చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు..

అనంతరం కలెక్టర్ సహాయ కమీషనర్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు..అంతకుముందు సహాయ కమీషనర్ కార్యాలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు,ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, కెమికల్ ఎగ్జామినర్ హరిత, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ వ్యవస్థను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలి



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్ :రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 108 సంబులెన్స్ సర్వీస్ లోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈరోజు స్థానిక నంద్యాల పట్టణంలోని భగత్ సింగ్ గ్రంథాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది .ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి 108 కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషయ్య జీవన్ అధ్యక్షత వహించగా టిఐటియు జిల్లా ప్రెసిడెంట్ వి యేసురత్నం సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం 108 అంబులెన్స్ సర్వీసుల్లో పని చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ సంబంధిత యాజమాన్యం కానీ ప్రభుత్వం కానీ సమస్య పరిష్కరించకపోవడంతో తప్పని పరిస్థితిలో ఈ నెల 26వ తేదీన నిర్వహిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగి ఒదని అందుకోసం ఈ జిల్లాలోని ప్రజానీకం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు 108 అంబులెన్స్ సర్వీస్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు మద్దతు ఇవ్వాలని కోరారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించే 108 అంబులెన్స్ వ్యవస్థను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని మరియు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 108 వ్యవస్థలో రోజుకు 3 షిప్స్ లలో ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని 108 సర్వీస్ లలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజ్ మార్కులు అందించాలని వైద్య ఆరోగ్యశాఖలో ఈఎంటి పోస్టుల నియామకాల్లో 108 లో పనిచేస్తున్న ఈఎంటి లను నియమించాలని గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలుపరిచిన జీవో నెంబర్ ఎంఎస్ 49 లు అనుసరించి నెలకు 4000 రూపాయలు చెల్లింపును తిరిగి పునరుద్ధరించాలని సహజ ప్రమాద మరణం పొందిన ఉద్యోగ కుటుంబాలకు 20 లక్షల రూపాయలు చెల్లించాలని 108 వాహనాలకు శాశ్వతంగా భవనాలు ఏర్పాటు చేయాలని ప్రస్తుతం నిర్వహించిన సమస్త నుండి ఉద్యోగులకు రావలసిన బకాయిలను పూర్తిగా చెల్లించే బాధ్యత ప్రభుత్వమే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు పై సమస్యలు న్యాయమైన సమస్యలు అని ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 108 ఉద్యోగులకు హామీ ఇచ్చిందని హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు దినేష్ ప్రవీణ్ వెంకటేశ్వర్ రెడ్డి హుస్సేన్ వలి జుబేర్ తో పాటు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు .

## వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

### - సిఐటియు డిమాండ్

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 23 .పల్లె వెలుగు న్యూస్ ):వాలంటీర్ల అందరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి కూటమి ప్రభుత్వం ఇచ్చిన 10000 రూపాయల వేతనం హామీని నిలబెట్టుకోవాలి మంత్రి అసెంబ్లీలో చేసిన ప్రకటనను ఉపసంహరించుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం డిఆర్ఓ రాము నాయక్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఎసురత్నం, సిఐటియు జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్ , బాల వెంకట్, సిఐటియు జిల్లా నాయకులు మధు శేఖర్ లతోపాటు వాలంటీర్లు సుధాకర్ ,భాగ్యలక్ష్మి స్వరాజ్యలక్ష్మి , లతోపాటు మరో 30 మంది వాలంటీర్లు నిరసనలో పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం సిఐటియు జిల్లా కార్యదర్శిలు డి లక్ష్మణ్ వెన్న బాల వెంకట్ లు మాట్లాడుతూ గ్రామ, వార్డువాలంటీర్స్ ఉపాధినికాపాడాలని కోరుతున్నాము, బకాయివేతనాలు చెల్లించాలని, 10వేల వేతనహామీ నెరవేర్చాలని, వాలంటీర్ల విధివిధానాలు ప్రకటించాలని, బలవంతంగా రాజీనామా చేయించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.డిగ్రీ చదివిన వారు కూడా వాలంటీర్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్నారు. కేవలం 5 వేలగౌరవ వేతనానికి 5 ఏళ్ళుగా పనిచెయ్యడానికి లక్షలాది మంది సిద్ధపడ్డారంటే నిరుద్యోగసమస్య ఏస్థాయిలో ఉన్నదో ప్రభుత్వం అర్థంచేసుకోవాలని కోరుతున్నాము. గత ప్రభుత్వం వాలంటీర్లకు వేతనాలు పెంచకుండా పెంచుతామనే భ్రమలలోనే చాకిరీ చేయించింది. ప్రస్తుత ప్రభుత్వం




వాలంటీర్లకు 10 వేల వేతనం చెల్లిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చినహామీ నెరవేర్చాలని, బకాయివేతనాలు చెల్లించి వాలంటీర్స్ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం వాలంటీర్స్ కు ప్రశంసలు, అవార్డులు, రివార్డులే తప్ప కనీస వేతనాలు, పనిగంటలు, పని భద్రత, విధివిధానాలు లేకుండా చాకిరీ చేయించింది. సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు చెల్లించాలని అనేక సందర్భాలలో ప్రభుత్వాన్ని కోరిన పట్టించుకోలేదు. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు వైఎస్సార్సిపికి చెందిన స్థానికనాయకులు వాలంటీరీ మీద తీవ్రమైన ఒత్తిడి చేసి బలవంతంగా రాజీనామాలు చేయించారు. కొద్దిమంది ఇష్టపూర్వకంగా రాజీనామాలు చేసినప్పటికీ మెజారిటీ వాలంటీర్స్ భయంతో రాజకీయ ఒత్తిడిని భరించలేక రాజీనామాచేశారు, వాలంటీర్స్ ఆదాయంపైనే ఆధారపడిన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. వాలంటీర్స్ పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యను పరిశీలించి పరిష్కరించాలని కోరారు.

## ఘనంగా హీరో నాగచైతన్య జన్మదిన వేడుకలు

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్ నంద్యాలలో హీరో అక్కినేని నాగచైతన్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్టేట్ అక్కినేని ఫ్యాన్స్ ప్రెసిడెంట్ ఏవి రామరాజు, రాయలసీమ ప్రెసిడెంట్ బి రాకేష్ సారథ్యంలో నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ సుధాకర్ ఆధ్వర్యంలో నాగచైతన్య అభిమానులు స్థానిక పట్టణంలోని పరివర్తనా లైఫ్ సెంటర్ నందు కేక్ కట్ చేసి అందులో ఉన్న పిల్లలకు పెద్దలకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ సుధాకర్ మాట్లాడుతూ హీరో నాగచైతన్య కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని,తాను నటించే అన్ని సినిమాలు హిట్లు కావాలని కోరారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన పేరుతో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తుంటామని తెలిపారు. హీరో నాగచైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్స్ కన్వీనర్ సుధీర్ ఆచారి, శీను, జుబేర్ , మాలి భాష ,భాస్కర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అంచనాల కమిటీ నంబర్ గా ఎన్నికైన ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమా అఖిలప్రియకు శుభాకాంక్షలు తెలిపిన చాగలమర్రి టీడీపీ నాయకులు

### పాల్గొన్న టిడిపి నాయకులు రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు యం. ఎస్ అన్సర్ బాషా , 4వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు.



పల్లె వెలుగు న్యూస్ / చాగలమర్రి న్యూస్ : ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ రాష్ట్ర అంచనాల కమిటీ సభ్యురాలుగా ఎన్నికైన శుభ సందర్భంగా నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎంఎస్అన్సర్ భాష , 4వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు , కార్యకర్తలు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొలిమి హుస్సేన్ హుస్సేన్ వలి , జెట్టి కుమార్ , జెట్టి సాయి , జెట్టి సురేష్ , టైలర్ ఖాదర్ బాషా , ఆలాంస గారి హనీఫ్ , టిడిపి నాయకులు , పార్టీ అభిమానులు , పార్టీ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్అదాలత్ ను విజయవంతం చేయండి



నంద్యాల క్రైమ్ . నవంబర్ 23 .పల్లె వెలుగు న్యూస్ డిసెంబర్ 14వ తేదీన జరిగే మెగా జాతీయలో క్ అదాలత్ ను విజయవంతం చేయాలని మూడవఅదనపు జిల్లా జడ్జి వాసు పేర్కొన్నారు. శనివారం కోర్టు ఆవరణంలో పోలీసు అధికారులచే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు పోలీస్ స్టేషన్లో ప్రకారం రాజీక గల కేసులను లోక్ ఆధాలాత్ లోపరిష్కరించే కక్షి దారులను ప్రోత్సహించా లని పోలీస్ అధికారులకు సూచించారు. ఎక్సైజ్,పెట్టి,కుటుంబ కలహాలు,ఎంసీ, కె సులను త్వరితగతిన పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో రాజీ కాగల కేసుల గురించి ఆరాధిశారు.ఈ కార్యక్రమంలో వన్టౌన్ సీఐ 2సీఐ 3 సీఐ తాలూకా సిఐ ట్రాఫిక్ సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది లో కథల సిబ్బంది రామచంద్రారెడ్డి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట పరిశీలన.

వెలుగోడు నవంబర్ 23 .పల్లె వెలుగు న్యూస్ వెలుగోడు మండలం మాధవరం గ్రామంలో ఆయిల్ పామ్ పంటను శనివారం నాడు ఉద్యాన శాఖ అధికారి చందన పరిశీలించారు. ఆయిల్ పామ్ రైతులకు లాభదాయకమని, నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ మొక్కలు నాటుకోవడం మంచిదని తెలిపారు. పతాంజలి కంపెనీ వారు మొక్కలని ఉచితంగా ఇస్తారని, గెలలను కూడా తిరిగి కంపెనీ వారే కొంటారని తెలిపారు. ఎకరాకు 57 మొక్కలు నాటుకోవాలని, ఎకరానికి 10 నుండి 15 టన్నుల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. అంతర పంట వేసుకోవడం ద్వారా ఉద్యాన శాఖ నుండి 11500 హెక్టర్ కి సబ్సిడీ ఉందని తెలిపారు. మిరప పంటలో కూడా ఇంటిగ్రేటెడ్ న్యూట్రియంట్ మేనేజ్మెంట్ పథకం కింద రైతులకు 2,400 రూపాయలకు జిగురు అట్ట ముక్కలు వేప నూనె అందిస్తున్నామని, 1200 రూపాయలు రైతులకు సబ్సిడీ వస్తుందని తెలిపారు. మిరప రైతులు ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా కోరుతున్నారు.







# నయీ చేతన ద్వారా జెండర్ వివక్ష, హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం

## నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు కార్యాచరణ
## జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య...

**కర్నూలు ,పల్లె వెలుగు న్యూస్** ...నయీ చేతన ద్వారా జెండర్ వివక్ష , హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారాన్ని నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య అధికారులను ఆదేశించారు.

శనివారం సాయంకాలం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జ జాయింట్ కలెక్టర్ నయీ చేతన ద్వారా జెండర్ వివక్ష, వ్యతిరేకంగా కార్యాచరణకు సంబంధించి జిల్లా స్థాయి కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు..

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...లింగ వివక్ష కు అవకాశం లేకుండా ఉండాలని పిఎన్డిటి యాక్ట్ ను అమలు చేయడం జరుగుతోందన్నారు. అమ్మాయిలు 18 సంవత్సరాలు వయసు వచ్చేవరకు వివాహం చేయరాదన్నారు..బాలికలు స్వతహాగా సంపాదించే వరకు , కుటుంబ పోషణ చేసే స్థాయి చేరేవరకు వివాహం జరపటం మంచిది కాదని తెలిపారు. ఇలా ఉన్నపుడు మహిళలపై హింస కూడా తగ్గే అవకాశం ఉందన్నారు..బాల్యవివాహాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆ విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. గ్రామ, మండల స్థాయిలో కోర్ కమిటీలను ఏర్పాటు చేసి ఈ అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సమాఖ్య, అన్ని మండల సమాఖ్యలు, అన్ని గ్రామ సంఘాలు, అందరు స్వయం సహాయక సంఘాల సభ్యుల తో ప్రచారం నిర్వహించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో జెండర్ వివక్ష, హింసకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

ఈ నెల 25 వ తేదీ నుండి డిసెంబర్ 23 వ తేదీ వరకు జెండర్ ఆధారిత హింస, ఆడపిల్లలకు విద్య,బాల్యవివాహాలు అరికట్టడం,గృహ హింస నిరోధక చట్టం పై కార్యక్రమాలు నిర్వహించాలని జేసీ ఆదేశించారు.ఈ సందర్భంగా జెండర్ వివక్ష, హింస కు వ్యతిరేకంగా మహిళా అధికారులు, పురుష అధికారుల చేత విడివిడిగా ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సమావేశానికి ఇంచార్జ్ డిఆర్డిఏ పిడి శివ లీల , జాయింట్ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ రంగ లక్ష్మీదేవి ,డిఐపిఆర్ఓ జయమ్మ , డీఈవో శ్యాముల్ పాల్ , ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి , జడ్పీ సీఈవో నాసర రెడ్డి, పిడి డ్వామా వెంకట రమణయ్య, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీనివాసచారి, డిపిఓ భాస్కర్, నాగ పసాద్ బాబు డిఎం అండ్ హెచ్ ఓ, ఐసిడిఎస్ సూపరిండెంట్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలకు పాల్పడే వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి : తెలుగు విజయ్

## కబ్జాకు గురైనటువంటి 503 సర్వే నంబర్ గల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కేంద్ర విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి
## జిల్లా కలెక్టర్ కి అర్జీ ఇచ్చిన స్పందనకు స్పందించని అధికారులు

**పల్లె వెలుగు న్యూస్ . నవంబర్ :23** డోన్ లో నడిబొడ్డున ఉన్నటువంటి సర్వే నంబర్ 503 లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారుల రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి విడిపించి కేంద్ర విశ్వవిద్యాలయం కు మరియు అంబేద్కర్ ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలకు కేటాయించాలని ఎన్ ఎస్ యు ఐ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం లో వందల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాదారుల రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోరల్లో చిక్కుకున్నాయని అయితే ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడంలేదని, అయితే కేంద్ర విశ్వవిద్యాలయం మరియు అంబేద్కర్ ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలకు ప్రభుత్వ భూములను కేటాయించవలసిందిగా డోన్ లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను వదిలేసి ఎక్కడో ఊరి బయట భూములను కేటాయించడం ఇక్కడ ఉన్నటు వంటి ప్రభుత్వ భూములను కబ్జాదారుల రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని ఇది ఎంత మాత్రం సబబు అని వారు ప్రశ్నించారు.



అయితే ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు తమ నిర్లక్ష్యాన్ని వీడి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నటువంటి కబ్జాదారుల రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని డోన్ లోని ప్రభుత్వ భూములను కాపాడి ఆ భూములను కేంద్ర విశ్వవిద్యాలయం మరియు అంబేద్కర్ ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలకు డోన్ లోనే స్థలానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయటానికి కూడా సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శేఖర్, మధు, మాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు కాపాడడం ప్రభుత్వ లక్ష్యం

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం
## ఎంపీ బస్తిపాటి నాగరాజు ,ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** .. ప్రజల ప్రాణాలు కాపాడేందుకే టిడిపి ప్రభుత్వం ముందు ఉంటుందని ఎంపీ ఎమ్మెల్యే అన్నారు.స్థానిక స్టాంటన్‌పురం నందు రూ.1.10 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నగరపాలక కమిషనర్ ఎస్. రవీంద్ర బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాంబశివరావు, డిఎంహెచ్ఓ డా.ఎల్.భాస్కర్, నగరపాలక ఎస్ఈ జి.రాజశేఖర్, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ గిరిరాజు, ఏఈ ఖాసిం వలి, శానిటేషన్ ఇంస్పెక్టర్ ఆర్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటుహక్కు కలిగి ఉండాలి

**'కొత్తపల్లి:నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు కలిగి ఉండాలని ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారిణి నాగజ్యోతి సూచించారు. శనివారం మండలంలోని దుద్యాల, నందికుంట, కొత్తపల్లి గ్రామాలలో జరుగుతున్న స్పెషల్ క్యాంపెన్ డే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి ఓటుహక్కు పొందేందుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటుహక్కుకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు కూడా ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పించి ధరఖాస్తు చేసుకొనేలా చూడాలన్నారు.ఓటు హక్కు ఓ వజ్రాయుదం వంటిదన్నారు. సమాజ మార్పుకు ఓటు ఎంతో దోహద పడుతుందన్నారు. స్పెషల్ క్యాంపెన్ డేలో భాగంగా 25 మంది కొత్తగా ఓటుహక్కుకోసం ధరఖాస్తు చేసుకోగా, 4 చేర్పులు, మార్పులు కోసం, 2 చనిపోయినవి తొలగించేందుకు ధరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు



# జాతీయ విజయవంతం చేయాలి జిల్లా జడ్జి




ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 23 నుండి పత్రిక ఆళ్లగడ్డ కోర్టులో డిసెంబర్ 14న జరగనున్న జాతీయ లోక్ అథాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆళ్లగడ్డ 5వ అదనపు జిల్లా జడ్జి మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. శనివారం కోర్టు కార్యాలయంలో జరిగిన పోలీసు అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గాల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలున్న అన్ని సివిల్ క్రిమినల్ కేసులన్నింటిని కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా జడ్జి మురళీకృష్ణ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సోమశేఖర్ రెడ్డి, సుబ్బయ్య, గోపాలకృష్ణారెడ్డి తో పాటు పట్టణ సిఐ చిరంజీవి, రూరల్ సీఐ కంబగిరి రాముడు, సిరివెళ్ల సిఐ వంశీధర్ ఎస్ఐలు పాల్గొన్నారు.

# మహానంది దేవస్థానం సూపరింటెండెంట్ గా శశిధర్ రెడ్డికి పదోన్నతి

**మహానంది,నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** మహానంది దేవస్థానంలో ఇంచార్జ్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న అంబటి శశిధర్ రెడ్డికి రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా పదోన్నతి లభించినట్లు శనివారం ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి మహానంది దేవస్థానానికి ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఆలయ ఇన్చార్జి పర్యవేక్షుడిగా పనిచేస్తున్న ఆయనకు పదోన్నతి రావడంతో ఏఈఓ ఎరమల మధు,సిబ్బంది అభినందించారు



# నంద్యాల జిల్లాలోని 143 మంది సివిల్ పోలీసులకు స్థానచలనం

### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లాలో పోలీస్ శాఖలో సాధారణ బదిలీలలో భాగంగా ఒకే పోలీస్ స్టేషన్ లో ఐదు సంవత్సరాలకు పైబడి విధులు నిర్వహిస్తున్న 143 మంది పోలీసు సిబ్బందికి ఈ రోజు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో బదిలీలు చేశారు.ఈ బదిలీల్లో జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఎంత మంది వచ్చారు ఎన్ని ఖాళీలు ఉన్నాయని తెలుసుకొని వాటి ఆధారంగా బదిలీలు చేశారు.ఇందులో ఏఎస్ఐ లు 28 మంది, హెచ్సి లు 60 మంది, పీసీ లు 55 మంది ఉన్నారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు అనేవి సాధారణం. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో పనిచేయుట మనం సిద్దంగా ఉండాలని సిబ్బందికి తెలియజేశారు.ఈ బదిలీల కొరకు హాజరైన పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి, వారి వ్యక్తిగత సమస్యలు, పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల అనారోగ్య కారణాలు, స్పోజ్ కోటాకు ప్రాధాన్యత కల్పించి, గతం లో వారు పనిచేసిన స్టేషన్ లు కాకుండా, వివిధ పోలీసు స్టేషనుల్లో ఏర్పడిన ఖాళీల ఆధారంగా బదిలీలతో భర్తీ చేశారు.బదిలల్లో ఎటువంటి సిఫార్సులకు తావులేకుండా,సొంత గ్రామం,మండలం మరియు ఇంతకు ముందు పనిచేసిన పోలీస్ స్టేషన్ సర్కిల్ కాకుండా వేరే సర్కిల్ లోని పోలీస్ స్టేషన్ లలో ఖాళీలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఆధారంగా చూపించి పోలీస్ స్టేషన్ ఎంచుకోవాలని,అనారోగ్యంతో బాధపడే వారి విజ్ఞప్తి మేరకు పోస్టింగ్ ఇవ్వడం జరిగింది.పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జిల్లా ఎస్పీ వ్యవహరించి బదిలీ చేశారని సిబ్బంది తమ సంతృప్తిని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పి అడ్మిన్ యుగంధర్ బాబు ,డిఎస్పీ లు రామంజినాయక్ ,శ్రీనివాసరెడ్డి,రవికుమార్ ,శ్రీనివాస్ ,సిబ్బంది పాల్గొన్నారు.




# శ్రీ మద్దిలేటీ స్వామి ఆదాయం 5 లక్షల 95 వేలు రూపాయలు.

### భక్తులతో కిక్కిరిసిన శ్రీ మద్దిలేటీ స్వామి దేవస్థానం.



**బేతంచెర్ల నవంబర్ 23 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల మండలము ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన లక్షలాదిమంది ఆరాధ్య దైవము ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి దేవాలయమునకు, సుదూర ప్రాంతాల నుండి,అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి, శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకుని వారి వారి ముక్కులు చెల్లించుకున్నారు. వేకువ జామునుండే గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు, తరనీలాలు, అభిషేఖాలు మొదలగు పూజలు చెల్లించుకున్నారు. తద్వారాశ్రీ స్వామి వారి సేవా టికెట్లు, రూముల బాడుగలు,లడ్డు ప్రసాదంలు మొదలగు వాటి ద్వారా ఈ శనివారం, శ్రీ మద్దిలేటి స్వామివారికి 5 లక్షల 95 వేల 257 రూపాయలు ఆదాయం సమకూరిందని ఉపకమిషనర్ మరియు దేవాలయ కార్య నిర్వహణాధికారి యం. రామాంజనేయులు తెలియజేశారు.



## సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం నవంబర్ 23పల్లె వెలుగు న్యూస్** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) సహస్ర ఆర్ట్సు నేషనల్ అకాడమీ, తిరుపతి వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, శివస్తుతి, శివకైవారం, ఓం నమ:శివాయ శివాయ నమ తదితర గీతాలకు పూజావసంత, నిహారిక, హేమశ్రీ, దేవజ్ఞ, భవిష్య తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.

అలాగే రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ పి. రమ్య మరియు వారి బృందం, విశాఖపట్నం వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

## బీజేపీ నాయకుల సంబరాలు



**ఆసిఫాబాద్, పల్లె వెలుగు న్యూస్** మహారాష్ట్ర ఎన్ని కల్లో బీజేపీ విజయం సాధించడంతో శనివారం జిల్లాకేంద్రంలో బీజేపీనాయకులు సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ చౌక్‌లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో నాయకులు అరిగెల మల్లికార్జున్‌యాదవ్, విశాల్, జయరాజ్, పెంటయ్య, ప్రసాద్‌గౌడ్, సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: రెబ్బెనలో బీజేపీ నాయకులు విజయోత్సవర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నృత్యాలు చేస్తూ టపాసులు పేల్చారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా పార్లమెంటు కోకన్వీనర్ కొలిపాక కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు చక్రపాణి, జిల్లా అధికార ప్రతినిధి అంజనేయులుగౌడ్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శులు నవీన్‌గౌడ్, ఓదెలు, నాయకులు రాజన్న, రాజేష్, రాంబాబు, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు: మండలంలో బీజేపీనాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా బస్టాండు ఆవరణలో బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, దిగంబర్, వసీఖాన్, రాజారాం, తిరుపతి, దిలీప్, రమేష్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 4.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి



**రాయవరంపల్లె వెలుగు న్యూస్** : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 4.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామని జిల్లా వ్యవసాయ అధికారి ఓలేటి బోసుబాబు తెలిపారు. శుక్రవారం సోమేశ్వరం గ్రామంలో ధాన్యం కోనుగోలు కేంద్రం, రైతు సేవా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. నెలాఖరు నాటికి లక్ష ఎకరాల్లో వరి కోతలు పూర్తవుతాయని మండపేట, ఆలమూరు, కె.గంగవరం, రాయవరం, రామచంద్రపురం, రావులపాలెం మండలాల్లో 45 వేల ఎకరాల్లో వరికోతలు పూర్తయినట్టు చెప్పారు. బంగాళాఖాతంలో వాయుగుండం హెచ్చరికల నేపథ్యంలో రైతులు త్వరితగతిన వరికోతలు పూర్తి చేయాలని సూచించారు. జిల్లా లో 221 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. తొలుత రైతుల వద్దకు వెళ్లి ఆయన మాట్లాడారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంట ఆలమూ రు సహాయ వ్యవసాయ సంచాలకుడు కె.నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి కె.ప్రభాకర్, వ్యవసాయ సహాయకుడు హరిబాబు, ధాన్యం కొనుగోలు సిబ్బంది, రైతులు ఉన్నారు.

### దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

**నస్పూర్,** దివ్యాంగుల హక్కుల సాధన కోసం శనివారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ కో చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళ లో ఐదు శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను కల్పించాలన్నారు. 2016 చట్టాన్ని అమలు చేయాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులను నిర్మించాలన్నారు. బ్యాక్ లాక్ ఉద్యోగులను భర్తీ, బ్యాంకుల ద్వారా ఉపాధి రుణాలు ఇప్పించాలన్నారు. పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధనకు ఈ నెల 26న చలో హైదరాబాద్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దీక్షకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ళ మల్లేష్ మాదిగ మద్దతు ప్రకటించారు. నాయకులు బివి అప్పారావు, రాచర్ల రాజయ్య, ముల్కల్ల రాజజేంద్ర ప్రసాద్, ఇందూరి రమేష్, బండోజు నగేష్, మామిడి రాజశేఖర్, లింగమూర్తి, సుశీల అఖిల పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం... పోరాటాలకు సిద్ధం కావాలి,

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎలన్ రంగనాయుడు,




**ఆత్మకూరు నవంబర్ 23పల్లె వెలుగు న్యూస్** శ్రీశైలం నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు, శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో తాలూకా కార్యదర్శి టి ప్రతాప్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా రంగ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సాగు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, వైసిపి పాలనలో త్రాగునీటి పథకాలు సాగునీటి ఎత్తిపోతల పథకాలను

నిర్వీర్యం చేసి ప్రజలను రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు, సుపరిపాలన అంటూనే ఆదానితో విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో జగన్ 1750, కోట్లు లంచం తీసుకోవడం సిగ్గుచేటని అన్నారు, సమగ్ర విచారణ చేపట్టిన వారిద్దరిని అరెస్టు చేయాలన్నారు, ఇల్లు స్థలాల నిర్మాణానికి చాలీచాలని స్థలంతో పాటు ఇల్లు నిర్మాణానికి తక్కువ మొత్తాన్ని కేటాయించి ఇల్లు నిర్మించుకోవాలని లేదంటే స్థలం తీసేస్తామంటూ జగన్ ప్రభుత్వం పేదలపై ఇంటి భారాన్ని మోపిందన్నారు, కూటమి ప్రభుత్వం జగన్ ప్రభుత్వం వల్ల దెబ్బతిన్న నిరుపేదలందరినీ ఆదుకొని పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణం కోసంరూ, 5,లక్షలు ఇవ్వాలని కోరారు, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ జగన్ ఆగడాలను ఎత్తి చూపిస్తూ కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు, ఆత్మకూర్ కొత్తపల్లి పాములపాడు మండల సిపిఐ కార్యదర్శులు వెంకట శివుడు, సుధాకర్,ఏసేపు, చాంద్ బాషా,లాలు,మహిళా సంఘం నాయకురాలు ముర్తుజాబి,స్వాతి, ఏఐటియుసి నాయకులు బిసన్న తదితరులు పాల్గొన్నారు

# తుంగభద్ర బోర్డు సమావేశంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** తుంగభద్ర బోర్డు సమావేశం ఇవాళ(శనివారం) జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తుంగభద్ర డ్యామ్‌కు 33 గేట్లు ఒకేసారి మార్చాలని నిర్ణయించింది. క్రస్ట్ గేట్లపై డీపీఆర్ సిద్ధం చేయించాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. తుంగభద్ర అకౌంట్స్ ఫ్రీజ్ తొలగించాలని కోరింది. తుంగభద్రలో పూడిక కారణంగా కర్ణాటక ప్రతిపాదిస్తున్న నవలి జలాశయం నిర్మాణ ప్రతిపాదన సహేతుకమైనది కాదని తెలిపింది. కేసీ కెనాల్‌కు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న కృష్ణా నీటి మళ్లింపు ట్రైబ్యునల్‌కు విరుద్ధంగా ఉందని చెప్పింది. కాగా కర్ణాటక, ఏపీ ప్రతిపాదనలను తెలంగాణ ప్రభుత్వం ఆక్షేపించింది.

**గతంలో తుంగభద్ర బోర్డుకు ఏపీ ప్రభుత్వానికి మధ్య వివాదం**

కాగా.. గతంలో ఏపీ ప్రభుత్వానికి, తుంగభద్ర బోర్డుకు మధ్య వివాదం తలెత్తింది.జగన్ హయాంలో తుంగభద్ర కాలువల ఆర్‌సీసీ లైనింగ్ కోసం పిలిచిన టెండర్లలో నిబంధనలను పాటించలేదని, ఆనాటి వైసీపీ నాయకులు అవినీతికి పాల్పడి చీకటి ఒప్పందాలు చేసుకున్నారనే ఉద్దేశంతో టీడీపీ ప్రభుత్వం ఆ పనులను రద్దు చేస్తూ సెప్టెంబర్ 29న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ టెండర్లు రద్దు చేయాల్సిన అవసరం లేదని బోర్డు అధికారులు పేర్కొన్నారు. పైగా ఏపీ ప్రభుత్వ ఆదేశాలు తమకు వర్తించవని తుంగభద్ర బోర్డు అధికారులు అంటున్నారు. ఈ వివాదం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.


**చీకటి ఒప్పందం...**

తుంగభద్ర కాలువలకు ఆర్‌సీసీ లైనింగ్ కోసం దాదాపు రూ.400 కోట్లతో గత ప్రభుత్వం టెండర్లకు పిలిచింది. ఇందులో కర్నూలు జిల్లాకు చెందిన అప్పటి ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు బళ్లారిలో మకాం వేసి కాంట్రాక్టర్లకు పనులు పంపకాలు చేశారు. తెర వెనుక చక్రం తిప్పిన ఆ ఎమ్మెల్యేలకు 5 శాతం వాటా ఇచ్చేలా చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాంట్రాక్టర్లు వివిధ కారణాల వల్ల పనులు మొదలు పెట్టలేదు. ఆ తర్వాత ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం.. వైసీపీ ప్రభుత్వ హయాంలో టెండర్లు పూర్తి చేసి మొదలు పెట్టని పనులను, 25 శాతంలోపు పురోగతిలో ఉన్న పనులను రద్దు చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు బోర్డుకు వర్తించవని, ఆ టెండర్లు రద్దు చేయాల్సిన అవసరం లేదని బోర్డు అధికారులు అనడం వివాదాస్పదంగా మారింది.

**కర్ణాటక జలచౌర్యం..**

తుంగభద్ర జలాశయం నుంచి కర్నూలు జిల్లాలో సాగు, తాగునీరు అందించడానికి 24 టీఎంసీలు వాటా కలిగిన టీబీపీ ఎల్లెల్సీ కాలువ 0/0 కి.మీల నుంచి కర్నూలు జిల్లా ఆదోని మండలం హానవాల్ గ్రామం దగ్గర 250.850 కి.మీల వరకు, అనంతపురం జిల్లాలో సాగు, తాగునీరు అందించేందుకు 31.50 టీఎంసీలు నికర జలాలు వాటా ఉన్న టీబీపీ హెచ్చెల్సీ కాలువ 0/0 నుంచి అనంతపురం జిల్లా బొమ్మనహాల్ సమీపంలో 105 కిలో మీటర్ల వరకు తుంగభద్ర ప్రాజెక్టు (టీబీపీ) బోర్డు పర్యవేక్షణలో ఉంది. 1955లో తుంగభద్ర కాలువలు నిర్మించడం వల్ల కాల్వ గట్టు పలు ప్రాంతాల్లో బలహీనంగా మారింది. పూడిక నిండిపోయింది. దీనికి తోడు ఎగువన కర్ణాటక జలచౌర్యం వల్ల వాటా జలాలు అందడం లేదు. తుంగభద్ర డ్యాంలో చేరే వరదను టీబీపీ బోర్డు వాటర్ రివ్యూ కమిటీ అంచనా ఎల్లెల్సీ కాల్వకు సగటున 16–18 టీఎంసీలు కేటాయిస్తారు. పూర్తి వాటా నీటిని తీసుకోవాలంటే ఎల్లెల్సీ ఆధునికీకరణలో భాగంగా కర్నూలు జిల్లా పరిధిలో 115.275 కి.మీల నుంచి 205.45 కి.మీల వరకు రూ.448 కోట్లతో చేపట్టే 9 ప్యాకేజీలకు 2022 ఫిబ్రవరి 26న టీబీపీ బోర్డు సూపరింటెండెంట్ ఇంజనీరు (ఎస్ఈ) అడ్మినిస్ట్రేషన్ అప్రూవల్ ఇచ్చారు. అదే ఏడాది మార్చి 4న టెండరు పక్రియ పూర్తి చేసి కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారు. దాదాపుగా ఈ పనులు పూర్తయ్యాయి. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సుమారుగా రూ.319 కోట్లు వరకు బిల్లులు బకాయి ఉన్నాయని కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

కర్నూలు జిల్లా పరిధిలో తుంగభద్ర దిగువ (ఎల్లెల్సీ) 205.45 కి.మీల నుంచి 250 కి.మీల వరకు రూ.300 కోట్లు, అనంతపురం జిల్లాలో హెచ్చెల్సీ రూ.100 కోట్లు కలిపి రూ.400 కోట్లతో ఆర్‌సీసీ లైనింగ్ పనులకు 13 ప్యాకేజీలకు 2023 జనవరి 1న ఈ–ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు పిలిచారు. నిబంధనలు పాటించలేదని యారో కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ సంస్థ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి స్టే తీసుకొచ్చింది. రాజకీయ నాయకులు, కొందరు టీబీపీ బోర్డు అధికారులు ఆ కాంట్రాక్ట్ సంస్థపై ఒత్తిడి తీసుకొచ్చి స్టే ఎత్తివేయించారని సమాచారం. కర్నూలు జిల్లాకు చెందిన అప్పటి వైసీపీ ఎమ్మెల్యేలు రంగ ప్రవేశం చేసి బళ్లారిలో మకాం వేసి పనులను కాంట్రాక్టర్లకు పంపకాలు చేశారు. ఇందుకు ఆ ఎమ్మెల్యేలకు 5 శాతం వాటా అంటే దాదాపు రూ.20 కోట్లు ఇచ్చేలా ఒప్పందం జరిగినట్లు సమాచారం. ఈ–ప్రొక్యూర్‌మెంట్ టెండర్లలో ఆ కాంట్రాక్టరు ఒక్కటే షెడ్యూలు దాఖలు చేసేలా రాజకీయ ఒత్తిళ్లు తీసుకొచ్చి 5 శాతం అధిక ధరలకు పనులు దక్కించుకున్నారని తెలుస్తోంది. టీబీపీ బోర్డు ఇంజనీర్లు ఒప్పందం కూడా చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాధారణ ఎన్నికలు రావడంతో కాంట్రాక్టరు పనులు మొదలు పెట్టలేదు. ఆ ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ కూటమి సీఎం చంద్రబాబు సారథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గత వైసీపీ ప్రభుత్వంలో టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి.. మొదలు పెట్టని పనులు సహా 25 శాతంలోపే పురోగతి ఉన్న పనులు రద్దు చేస్తూ టీడీపీ కూటమి ప్రభుత్వం గత నెల సెప్టెంబరు 27న ఆదేశాలు జారీ చేసింది.



**ఆ ఉత్తర్వులు వర్తించవు...**

తుంగభద్ర ప్రాజెక్టు బోర్డు సమావేశంలో తీసుకునే నిర్ణయాలే కీలకమని, ఏపీ ప్రభుత్వం ఆదేశాలు వర్తించవని బోర్డు అధికారులు అంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి ఇప్పటికీ మొదలు పెట్టని ఆ పనులు రద్దు చేయబోమని వారు తేల్చిచెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబరు–94 ప్రకారం టెక్నికల్, అడ్మినిస్ట్రేషన్ అప్రూవల్ తీసుకుని, ఏపీ ఈ–ప్రొక్యూర్‌మెంట్ పోర్టర్‌లో టెండర్లు పిలిచినప్పుడు.. ఇంకా మొదలు కాని పనులు రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు ఎందుకు వర్తించవని కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాటి వైసీపీ ఎమ్మెల్యేల సిఫారసు మేరకు టెండర్లు వేసిన ఆ పార్టీతో సన్నిహిత సంబంధాలు కలిగిన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే బోర్డు అధికారులు ఇలాంటి వాదనలు తెరపైకి తెస్తున్నారని, ఏపీ ప్రభుత్వం రూల్స్ పాటించాలని బోర్డు నిబంధనల్లో స్పష్టంగా ఉందని ఓ కాంట్రాక్టరు పేర్కొన్నారు.

ఆర్‌సీసీ లైనింగ్ పనులకు మళ్లీ టెండర్లు పిలవాలని ఓ కాంట్రాక్టరు తుంగభద్ర బోర్డుకు లేఖ రాశారు. పనులు రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలిస్తే పోటీ పెరిగి 5 శాతం తక్కువ (లెస్)కు టెండర్లు వేసే అవకాశం ఉందని, తద్వారా ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.40 కోట్లు వరకు ఆదా అవుతుందని, దీనిపై ఏపీ సీఎం చంద్రబాబుకు కూడా ఫిర్యాదు చేస్తామని కాంట్రాక్టరు పేర్కొన్నారు. దీనిపై టీబీపీ బోర్డు ఇన్‌చార్జి ఎస్ఈ నీలకంఠరెడ్డిని ఆంధ్రజ్యోతి ఫోన్లో వివరణ కోరగా అదనపు నిధులతో ఎల్లెల్సీ లైనింగ్ పనులు చేపట్టారన్నారు. ఏపీ ప్రభుత్వం 55 శాతం, కర్ణాటక ప్రభుత్వం 45 శాతం నిధులు చెల్లిస్తుందన్నారు. టెండర్లను బోర్డు ఆమోదించడంతో రద్దు చేయాల్సిన అవసరం లేదని, దీనికి ఏపీ ప్రభుత్వం ఆదేశాలు వర్తించవని పేర్కొనడం కొసమెరుపు.

## పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం

### -సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా



**కాగజ్‌నగర్, పల్లె వెలుగు న్యూస్**

ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తెలిపారు. శనివారం గన్నారంలోని పలు రెసిడెన్షియల్ పాఠశాలలను ఆమె పరిశీలించారు.

ఈ సందర్భంగా వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చక్కటి వాతావరణంలో చదువు చెప్పేలా అధికా రులు చర్యలు తీసుకో వాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ కిరణ్, పాఠశాలల సిబ్బంది పాల్గొ న్నారు. అనంతరం నజ్రూ ల్‌నగర్‌లోని 12వ నంబ రు ఎన్నికల పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఓటరు జాబితాలో సవరణ లు ఉంటే మార్పులు చేయాలని అధికారులకు సూచించారు.

## ఘనంగా ప్రజాపాలన విజయోత్సవం

### - కళాకారుల ఆటపాట

### - అభివృద్ధిని ఆవిష్కరించిన కలెక్టర్

**ఆసిఫాబాద్‌రూరల్, పల్లె వెలుగు న్యూస్** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో వచ్చే నెల7వరకు నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని తాటియా గార్డెన్‌లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధ్యక్షతన 80మంది కళాకారులతో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ వేడుక అందరినీ ఆకట్టుకుంది. సంవత్సరకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిన హామీలను కలెక్టర్ ఆవిష్కరించారు. డీపీఆర్వో సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులు చేసిన నృత్యాలు, పాడినపాటలు అందరినీ అలరించాయి. కళాకారులు వివిధ రకాల వేషాదారణలతో కనిపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలు తీరును పాటలు, కథలు, నృత్యాల రూపంలో కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో జిల్లాలో 54లక్షల మంది మహిళలు ఉచితబస్సు సౌకర్యం వినియోగించుకన్నా రని తెలిపారు. గృహజ్యోతి పథకంలో 72వేల జీరో బిల్లులు ఇచ్చినట్లు తెలిపారు. రైతు రుణమాఫీలో భాగంగా 48వేల మంది రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ప్రజాపాలనలో భాగంగా జిల్లాలోని అర్జీదారుల వద్ద నుంచి 1.45లక్షల అర్జీలు స్వీకరించినట్లు వివరించారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ద్వారా 75 వేలమంది లబ్ధి పొందుతున్నారని అన్నారు. గడిచిన 11నెలల్లో జిల్లాలో 129నర్సు పోస్టులు, 275ఉపాధ్యాయ పోస్టులు, 151 కానిస్టేబుల్, 78గ్రూపు–4 పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్‌రావు, జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## రెండు దశాబ్దాల తర్వాత.. సక్సెస్‌ఫుల్ జోడీ..

తమిళస్టార్ సూర్య%యా(రాబతీఅఖ%), త్రిషలది (%ుతీఅంష్ట్రు%)సక్సెస్‌ఫుల్ పెయిర్. వీరిద్దరి కాంబోలో 'మౌనం పేసియాదే', 'ఆరు' (%ూూ=ఖ%)సినిమాలు చక్కని విజయాన్ని సాధించాయి. ఇప్పుడీ హిట్టు జోడీ దాదాపు రెండు దశాబ్దాల విరామం తర్వాత కలిసి నటించనున్నట్లు కోలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం సూర్య కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వంలో తన 44వ చిత్రం చేస్తున్నారు. తన 45వ (%ూబతీఅఖ% 45) చిత్రం కోసం కూడా సన్నాహాలు పూర్తయ్యాయి. దీనికి ఆర్.బాలాజీతో (%= ధీుశ్రీఖయిఱ%) దర్శకత్వం వహిస్తారు. డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో ఇద్దరు నాయికలకు అవకాశం ఉందని తెలుస్తోంది. ఓ క్యారెక్టర్ కోసం త్రిషను ఖరారు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై సంప్రదింపులు పూర్తయ్యాయని సూర్య సన్నిహిత వర్గాల నుంచి టాక్.

ఇందులో ఆమెతో పాటు మరో నాయికగా రుక్మిణీ వసంత్ కనిపించనున్నట్లు ప్రచారం సాగుతోంది. కశ్మీరా పరదేశీ కీలక పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కనుంది. డిసెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుంది. తాజాగా సూర్య కంగువా చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. శివ దర్శకత్వంలో భారీ బడ్జెట్, భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం అంచనాలను అందుకోలేకపోయింది.



# 'పుష్ప2' కిస్సిక్ సాంగ్ ప్రోమో విడుదల



ఒకప్పుడు క్షణం తీరికలేని విధంగా సినిమాలు చేస్తూ ఫేమస్ అయిన శ్రీలీల.. ఈ మధ్య కాస్త డల్ గానే ఉంటోంది. అందుకు కారణం ఏమిటనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందుకే ఇప్పుడు స్పెషల్ సాంగ్స్‌కి కూడా ఓకే చెప్పేస్తోంది. 'పుష్ప 2'లో ఆమె నటించిన 'కిస్సిక్' సాంగ్ ప్రోమో విడుదల వేళ.. శ్రీలీల ఏం చేసిందంటే..

ప్రపంచమంతా ఎదురు చూస్తున్న 'పుష్ప 2' (%ూబంప్ట్రజూఖ% 2) సినిమా డిసెంబర్ 5న గ్రాండ్‌గా విడుదలయ్యేందుకు ముస్తాబవుతోంది. పుష్పరాజ్ గాడి వైల్డ్ ఫైర్ ఎలా ఉంటుందో చూసేందుకు అంతా ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఆ విషయం అడ్వాన్స్ బుకింగ్స్ తెలియజేస్తున్నాయి కూడా. క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మించిన ఈ చిత్ర ప్రమోషన్స్ ప్రస్తుతం యమా జోరుగా జరుగుతున్నాయి.

నాకేమైనా ఛాన్స్ ఉందా.. అంటూ ఆ హీరో అసభ్యకరంగా మాట్లాడాడు

మొన్నీ మధ్య పట్నాలో నిర్వహించిన ఈవెంట్‌కు ఇసుక వేస్తే రాలనంత జనం రాగా, ఇప్పుడు చెన్నైలో మరో భారీ ఈవెంట్‌ను మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ లోపు జస్ట్ టీజర్ అన్నట్లుగా 'పుష్ప2' ఐటమ్ సాంగ్‌ని మేకర్స్ పరిచయం చేశారు. 'కిస్సిక్' అంటూ సాగిన ఈ పాటలో డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల.. ఐకాన్ స్టార్‌తో చిందులేసిన విషయం తెలిసిందే. ఈ పాటను ఈ నెల 24న చెన్నైలో జరిగే ఈవెంట్‌లో విడుదల చేయబోతున్నారు. ఈలోపు సాంగ్ ప్రోమోని శనివారం వదిలారు. అయితే ఈ ప్రోమో విడుదల వేళ శ్రీలీల ఏం చేసిందో తెలిస్తే అంతా షాక్ అవుతారు.



ఇంతకీ శ్రీలీల (%ూతీవవశ్రీవవశ్రీఖ%) ఏం చేసిందని అనుకుంటున్నారా.. తన తల్లి స్వర్ణలతతో కలిసి వారణాసిలో మెరిసిందీ భామ. తను స్పెషల్ సాంగ్ చేసిన 'పుష్ప2' సినిమా, అలాగే తను నర్తించిన కిస్సిక్ సాంగ్, ఇంకా తను నటిస్తున్న ఇతర సినిమాలన్నీ సక్సెస్‌ఫుల్ చిత్రాలుగా నిలవాలని శ్రీలీల వారణాసిలో స్పెషల్ పూజలు నిర్వహించినట్లుగా తెలుస్తోంది. పూజల అనంతరం ఆమె పవిత్ర గంగా ఘాట్‌ను దర్శించుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒకప్పుడు చేతినిండా సినిమాలతో బిజీ నటిగా పేరున్న శ్రీలీల.. ఈ మధ్య ఆ స్థాయిలో అవకాశాలను దక్కించుకోలేక పోతోంది. మధ్యలో వరుస ఫ్లాప్స్ సైతం ఆమెని పలకరించాయి.

దీంతో 'పుష్ప2' సినిమా ఆమె కెరీర్‌కు కూడా ఎంతో కీలకమైనది. ఇందులో చేసింది స్పెషల్ సాంగే అయినా.. ఈ సాంగ్‌తో తన రేంజ్ కూడా మారిపోతుందని ఆమె భావిస్తోంది. అంతకు ముందు వచ్చిన 'పుష్ప పార్ట్ 1' లో సమంత చేసిన పాట ప్రపంచవ్యాప్తంగా ఎటువంటి గుర్తింపును సొంతం చేసుకుందో తెలిసిందే. సేమ్ టు సేమ్ ఇప్పుడు శ్రీలీల కూడా 'కిస్సిక్' పాటతో అదే రేంజ్‌కు చేరుకుంటుందని ఆమె అభిమానులు సైతం భావిస్తుండటం విశేషం

## వియ్యంకుడు హీరో.. అల్లుడు దర్శకుడు



తన వియ్యంకుడు కథానాయకుడిగా నటించిన చిత్రానికి మా ఇంటి అల్లుడు దర్శకత్వం వహించిన అరుదైన సంఘటన 'రాజాకిలి' చిత్రంలో చోటుచేసుకుందని యాక్షన్ కింగ్ అర్జున్ అన్నారు. 'మానాడు' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన సురేష్ కామాక్షి 'వి హౌస్' పతాకంపై నిర్మించిన చిత్రం 'రాజాకిలి' ఈ నెల 29న విడుదలకానుంది. సీనియర్ నటుడు తంబి రామయ్య ప్రధాన పాత్ర పోషించగా, ఇతర పాత్రల్లో సముద్రఖని, శ్వేత, శుభ, ప్రవీణ్, క్రిష్, ముసాఫిర్, దర్శకుడు మూర్తి తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. తంబి రామయ్య కుమారుడు ఉమాపతి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఆడియో, ట్రైలర్ విడుదల కార్యక్రమం తాజాగా చెన్నై నగరంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యాక్షన్ కింగ్ అర్జున్ మాట్లాడుతూ.. మంచి నటీనటులను ఎంపిక చేసి చిత్రాలు నిర్మిస్తారనే పేరు నిర్మాత కామాక్షి సురేష్‌కు ఉంది. కానీ, ఆయన ఇప్పటివరకు నాకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు' అన్నారు. నా అల్లుడు ఉమాపతి రామయ్య ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తే, వియ్యంకుడు తంబి రామయ్య కథానాయకుడిగా నటించారు. ఇది అరుదైన విషయం. నాకు స్పెషల్ మూవీ. నేను కూడా ఇప్పటివరకు నటించని రొమాంటిక్ పాత్ర తంబి రామయ్య పోషించారు. నేను, నా అల్లుడు కలిసి ఒకే వేదిక పంచుకోవడం ఇదే తొలిసారి. భవిష్యత్‌లో ఇలాంటి వేదికలు మరిన్ని చూస్తారు. ఈ సినిమా అందరికీ నచ్చిలే ఉంటుందని అన్నారు.



## నాగచైతన్య గుడ్ న్యూస్.. పుట్టినరోజు స్పెషల్

అక్కినేని నాగచైతన్య (%చీఖస్త్రు జష్ట్రుఖ్ఖఅఖ%) తన ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ చెప్పారు. శనివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు చెబుతున్నారు అభిమానులు. పుట్టినరోజు నాడు చైతన్య కొత్త సినిమాను ప్రకటించారు. 'ఎన్‌సీ24' (%చీఖస్త్రు జష్ట్రుఖ్ఖఅఖ% 24) పేరుతో ఈ చిత్రం రూపొందుతుంది. సుకుమార్ రైటింగ్స్ నుంచి ఈ చిత్రం రానుంది. కార్తిక్ దండు (%ఖుతీస్త్రఅని ఖఅఎబ%) దర్శకత్వంలో పౌరాణిక కథ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ పోస్టర్‌ను విడుదల చేసింది. విరూపాక్ష, కాంతార సినిమాలకు సంగీతం అందించిన అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బీవీ యెన్ ఎస్ ప్రసాద్ నిర్మిస్తున్నారు.

తండేల్ కొత్త లుక్..

నాగచైతన్య ప్రస్తుతం 'తండేల్'తో(%ుష్ట్రుఅవశ్రీ%) బిజీగా ఉన్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి కథానాయిక. చైతన్య రాజు అనే మత్స్యకారుడిగా కనిపించనున్నారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం విడుదల కానుంది. నాగ చైతన్య పుట్టినరోజును పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, తండేల్ మేకర్స్ పవర్ ప్యాక్డ్ యాక్షన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. చేతిలో బరువైన యాంకర్‌ను పట్టుకుని, తుఫాను మధ్య ఓడపై నాగ చైతన్య నిలబడి కనిపించారు, అతని ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్, పవర్ ఫుల్ ప్రజెన్స్ ఆకట్టుకుంటుంది. పొడవాటి జుట్టు, మ్యాసీ గడ్డంతో రగ్గడ్ లుక్ లో కనిపించారు.





## రెహ్మాన్ డైవర్స్‌లో ట్విస్ట్..

లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహ్మాన్ తన 29 ఏళ్ల వివాహ బంధానికి వీడ్కోలు పలుకుతూ విడాకులు తీసుకున్న ఈ విషయం తెలిసిందే. అయితే డైవర్స్ లో కొత్త ట్విస్ట్ తెర పైకి వచ్చింది. రెహ్మాన్ టీమ్ సభ్యురాలి వల్లే ఈ విడాకులు తీసుకున్నారు అంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇంతకీ ఆ టీమ్ సభ్యురాలు ఎవరు? ఆమె చేసిందంటే..

గత కొన్నేళ్లుగా ఏఆర్ రెహ్మాన్ టీమ్‌లో మోహిని అనే ఆర్టిస్ట్ పనిచేస్తుంది. ఆమెతో రెహ్మాన్ కి సాన్నిహిత్యం ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె రెహ్మాన్ డైవర్స్ తీసుకున్న కొన్ని గంటల్లోనే తాను ఆమె భర్తతో విడాకులు తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్నీ ఆమె తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా పోస్ట్ చేస్తూ.. "ప్రియమైన స్నేహితులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుచరులకు ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను. భారమైన హృదయంతో, నా భర్త మార్క్ నేను విడిపోయామని ప్రకటిస్తున్నాను. మా ఇద్దరి పరస్పర అంగీకారంతోనే విడిపోతున్నాము" అంటూ రాసుకొచ్చింది. దీంతో ఏఆర్ రెహ్మాన్ డైవర్స్‌కి మోహినితో ఉన్న సంబంధమే అంటూ కొందరు అభిప్రాయపడుతున్నారు. గంట వ్యవధిలోనే ఇద్దరు విడాకులు తీసుకోవడం ఈ చర్చకి కారణమైంది.

ఇక రెహ్మాన్, సైరా బాను 1995, మార్చి 12న పెద్దల సమక్షంలో నిఖా చేసుకున్నారు. వీరికి ఇద్దరు అమ్మాయిలు ఖతీజా, రహీమాతో పాటు ఒక అబ్బాయి అమీన్ ఉన్నారు. మరికొన్ని నెలల్లో 30 ఏళ్ల వివాహ బంధంలోకి అడుగుపెట్టాల్సిన జంట అనూహ్యంగా విడాకులు తీసుకోవడంతో ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది.



## చక్కని తెలుగు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఓటీటీలోకి వచ్చేసింది

ఎప్పుడూ యాక్షన్ సినిమాలేనా? అప్పుడప్పుడు కాస్త ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాలకు కూడా కాస్త స్కోప్ ఇవ్వండి. ఓటీటీలోకి ఓ చక్కని తెలుగు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం వచ్చేసింది. పెళ్లి విశిష్టతను తెలిపేలా వచ్చిన ఈ సినిమా ఓటీటీలో అందుబాటులో ఉంది. ఓ లుక్ వేయండి మరి.

చక్కని తెలుగు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమా చూడాలనుకునే ఓటీటీ అభిమానులను కనువిందు చేసేందుకు ఓ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఆ సినిమా మరేదో కాదు.. నటకిరీటీ రాజేంద్రప్రసాద్ నటించిన 'లగ్గం' సినిమా. ఒక్క ఓటీటీలో కాదు.. రెండు ఓటీటీలలో ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. ఇటీవల థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. పల్లెటూరిలో జరిగే పెళ్లితంతును ఎంతో అందంగా చూపించిన సినిమా ఇదంటూ అంతా ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు. తెలంగాణ యాస, సాంప్రదాయాలు, పెళ్లితంతును ఆకట్టుకునేలా రెండు కుటుంబాల చుట్టూ తిరిగే కథే ఇది. ఇందులో విలక్షణ నటుడు రాజేంద్ర ప్రసాద్, ఎల్బీ శ్రీరామ్, రోహిణి వంటి సీనియర్ నటీనటులు కీలకపాత్రలు పోషించారు. 'లగ్గం' సినిమా ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ మరియు ఆహా ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది.

మంచి నిర్మాణ విలువలతో వచ్చిన ఈ సినిమాలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ అల్లుడిగా రావాలని కలలు కనే పాత్రలో రాజేంద్రప్రసాద్ నటన ఆకట్టుకునేలా ఉంటే.. రోహిణి తన కెరియర్‌లో చేసిన బెస్ట్ క్యారెక్టర్ అని చెప్పుకోవడం విశేషం. అలాగే ఎల్బీ శ్రీరామ్, రఘు బాబు పాత్రలు కూడా ఇందులో హైలెట్ అనేలా ఉంటాయి. రమేశ్ చెప్పాల రచన-దర్శకత్వం వహించిన ఈ సినిమాకు మణిశర్మ నేపథ్య సంగీతం అందించగా.. చరణ్ అర్జున్ పాటలు, బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, బొంతల నాగేశ్వర రెడ్డి ఎడిటింగ్ బాధ్యతలను నిర్వహించారు. సుబిషి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో వేణుగోపాల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. కుటుంబమంతా కలిసి చూసేలా ఈ సినిమాను దర్శకుడు తెరకెక్కించారు.

'లగ్గం' కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని ఓ పల్లెలో నివసిస్తుంటాడు సదానందం (రాజేంద్రప్రసాద్). తన కూతురు మానస (ప్రగ్యా నగ్రా) సాఫ్ట్‌వేర్ ఉద్యోగితో పెళ్లి చేస్తే సుఖపడుతుందని భావిస్తాడు. తన మేనల్లుడు చైతన్య (సాయి రోనక్) మంచి జీతం ఉన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. మంచి జీతం, కారు, బంగ్లా విలాసవంతమైన జీవితం ఉన్న అతన్ని అల్లుడిగా చేసుకోవాలనుకుంటాడు. మేనల్లుడితో కూతురి పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకారం తెలుపుతాయి. పెళ్లి పనులు సందడిగా మొదలైపోతాయి. అయితే అనుకోని పరిస్థితుల్లో చైతన్య ఉద్యోగం పోతుంది. తనకు ఎట్టి పరిస్థితిలో సాఫ్ట్‌వేర్ జాబ్ వున్న అల్లుడే కావాలని పట్టుబట్టి కూర్చుంటాడు సదానందం. అల్లుడుకి జాబ్ లేదని తెలిసిన తర్వాత ఆ పెళ్లి తప్పించడానికి సదానందం ఏం చేశాడు? ఈ పెళ్లి చైతన్య, మానసకి ఇష్టం ఉందా లేదా? సాఫ్ట్‌వేర్‌పై సదానందంకు ఎందుకంత ఆసక్తి అనేది మిగతా కథ.

